-: ఆంధ్ర మహాజనులకు విజ్ఞప్తి :-
మీ నిత్య జీవితావసరములకు వలసిన పోస్టులిన్‌తో తయారుచేసిన "విజయ బ్రాండ్" కప్పులు, సోపర్లు, గ్లాసులు, సీసాలు, ఆటోమాటిక్ షుగర్ జార్స్, జ్యూస్ గ్లాసులు, పేపర్ వెయిట్స్, ప్యాకింగు ట్యూబ్స్, స్పూన్స్, నాణ్యమైన ప్లాస్టిక్ కేన్, కేన్ బెల్టులు మొదలగు ప్లాస్టిక్ సామానులు ఆంధ్రదేశంలో సర్వత్ర మముగా తయారుచేయుచున్నామని మనవి చేయుచున్నాము.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేటు - ఏలూరు (ఆంధ్రప్రదేశ్)
* అన్నిచోట్లను మా ప్రొడక్ట్సుకు స్టాకిస్టులు కావలెను.

# ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 111

సోమవారం 22-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

File Copy
Ministry of Information and Public Relations, Hyd. A.P.
Abid Road Hyderabad-1
ANDHRA PRADESH SECRETARIAT
నరేంద్ర దర్బార్ బత్తి
Narendra DURBAR BATHI
INDRA PERFUMERY WORKS
P. B. NO. 23. KOLAR (MYSORE STATE)

# రాష్ట్రకాంగ్రెస్ తగాదాలపై రాజధానిలో తిరిగి చర్చలు

## లాల్ బహదూర్ శాస్త్రికి ఉభయ వర్గాల నాయకుల ఫిర్యాదు

### సభ్యత్వ సమస్యపై పరిశీలకసంఘానిదే తుది నిర్ణయం: అప్పీళ్లకు తావులేదని అధ్యక్షునిప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 21 :

కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవాళ మధ్యాహ్నం రాజభవన్‌లో ఆంధ్ర కాంగ్రెసులోని ఉభయవర్గాల వాదనలను మళ్ళీ విన్నారు. శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, వల్లూరి బసవరాజు ప్రత్యర్థి వర్గ వాదాన్ని 12-15 నుంచి 45 నిమిషాలు దాదాపు తెలియజేశారు.

అధికారవర్గమువారు సంస్థలోను, ప్రభుత్వములోను తమకుగల బలుకుబడినంతను వినియోగించుకొని స్వేచ్ఛయుతమైన, న్యాయమైన ఎన్నికలు జరగడానికి వీలులేకుండా చేస్తున్నారని, అల్పసంఖ్యాకులను బెదిరించి బలవేయ చూస్తున్నారని, మొన్న రాష్ట్ర కాంగ్రెస్ సమావేశములో తమకు వ్యతిరేకంగా ఓటుచేసినవారిని గుర్తులుపెట్టుకొని ప్రతీకార చర్యకు పూనుకున్నారనీ, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిజ జరగనిస్తారనే నమ్మకములేదనీ ప్రత్యర్థివర్గ నాయకులు చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ మధ్యాహ్నం 3-15 గంటలకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని రాజభవన్‌లో కలుసుకొని అల్పసంఖ్యాకుల అధికారాన్ని నిరోధించకుండా అరికట్టి చూస్తున్నారనీ, ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించి న్యాయమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరిపించడానికీ, అందుకు సహకారము ఇవ్వడానికి ఎన్నడూ సిద్ధమేనని తెలిపినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తోంది.

శ్రీ వల్లూరి బసవరాజు ఇవాళ ఢిల్లీను చేరిగి వచ్చారు. ప్రత్యర్థివర్గ వాదాన్ని వారికి సాకల్యముగా వివరించామని తరువాతన్న విన్న రాత్రి శ్రీ పీడల రంగారెడ్డికూడా శ్రీ శాస్త్రిని కలుసుకొని వివరంగా మాట్లాడారనీ ఇప్పుడు తాము చెప్పదగింది ఏమీలేదనీ అన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇవాళ ఉదయం రావడంతోనే రాజభవన్‌లో కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, గవర్నరులతో తేనీటివిందు స్వీకరించారు. తరువాత రాష్ట్రపతి విలయూనికెళ్లి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను దర్శనము చేశారు.

ఆంధ్ర వివాదములూరి ఏమైనా చెప్పుతారా అని అడుగగా ఉభయవర్గాలతో సమాలోచనలు పూర్తి అయ్యాక రాత్రి వెళ్లబోయేముందు ఏమైనా వుంటే చెబుతామని అన్నారు.

### బ్రహ్మయ్య ప్రకటన

హైదరాబాద్, జూలై 21 : 'సభ్యత్వ పరిశీలన సమాప్తిచేసే అధికారాన్ని ప్రదేశ్ కార్యవర్గము పరిశీలన సంఘానికి ఇచ్చింది. దీనిపై అప్పీలుకే అవకాశములేదు పరిశీలనసంఘం తమ నివేదికను నిన్నరాత్రి ప్రదేశ్‌కాంగ్రెస్‌కు సమర్పించింది" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చెప్పారు.

అప్పీలుకు వదిరోజులు అని ప్రకటనచేశారు గదా అనగా అప్పీలుకు అవకాశము నిబంధనల ప్రకారంలేదనీ, అఖిలభారతకాంగ్రెస్‌కు విశేషాధికారాలను పురస్కరించుకొని జోక్యంచేసుకుంటే ఆ అధికారాన్ని కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారికి ఇచ్చినదనీ, లాల్ బహదూర్ శాస్త్రి చెప్పినమాట తాము విని దానికి సిద్ధపడినని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

### ఆకాశవాణినుంచి అమెరికాప్రసారాలు

#### డాక్టర్ గోపాలరెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 21 : 'ఆకాశవాణి నుంచి అమెరికా ప్రసారాలుగూర్చి పరిస్థితి తేట తెల్లము గాగలదు' అని కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ, ఆకాశవాణి మంత్రి డాక్టర్ తెలవాడ గోపాలరెడ్డి ఇవాళ రాజభవన్‌లో పత్రికా ప్రతినిధులు ఆకాశవాణినుంచి అమెరికా ప్రసార వివాదముగూర్చి అడుగగా చెప్పారు.

ఈ సంగతి ఢిల్లీ విలేకరులకు వదిలివేయండి అని డా॥ గోపాలరెడ్డి చమత్కరించారు.

1955 లో విజయవాడలో జరిగిన ఎన్నికలో తమకు అధికసంఖ్యాక ఓట్లువచ్చినా, తాము వాయకత్వాన్ని వద్దన్నందుకు శ్రీ గోపాలరెడ్డి నాయకుడుగా ఎన్నిక కాగలిగారని స్వర్ణోత్సవసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చేసిన ప్రసంగముపై ఏమి చెబుతారని అడుగగా శ్రీగోపాలరెడ్డి "శ్రీ థేబర్‌మీదకు ఆ ప్రశ్న అడిగారు. అంతటితో ఐపోయిందనుకున్నాను. అప్పుడు ఏమిజరిగిందో జగత్తుకు అంతా తెలుసు' అని చిరునవ్వుతో అన్నారు. అంతకుమించి చెప్పలేదు.

హిందీ ప్రచారసభ శతజయంతి ఉత్సవాల సందర్భములో పాల్గొనడానికి వచ్చినట్లు డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు.

# భారత ప్రధాన మంత్రికి ప్రపంచ బాలల అభ్యర్థన

## బొమ్మలు మున్నగువాటిని పంపాలని కోరుతూ రోజుకు 15 లేఖలు వస్తున్న వైనం

న్యూఢిల్లీ, జూలై 21 : ఆసియా ఖండంలోపాటు బొమ్మలను పంపవలసిందిగా, భారత్‌కు సంబంధించిన వర్తమానం తెలియవరచవలసిందిగా కోరుతూ ప్రధాని నెహ్రూకు ప్రపంచమందంతటినుండి పిల్లలు ఉత్తరాలు వ్రాస్తూవుంటారు.

తపాలాబిళ్ళలు, పెన్నులు, అగ్గిపెట్టెలను కూడా పంపవలసిందిగా వారు కోరుతూంటారు.

కొంతమంది ప్రధాని తమ హోంవర్క్‌లో సాయం చేయాలని కోరతారు. మరికొందరు బడిలో భారతదేశంపై వ్యాసాలు వ్రాయటానికి విషయాలను తెలియజేయవలసిందిగా అభ్యర్థిస్తారు. భారతపట్టణాల చాయాచిత్రాలను పంపమని అడుగుతారు.

ప్రధానికి బాలలవద్దనుండి వచ్చిలేఖలు రోజుకు 10 నుండి 15 వరకు ఉంటాయి. వారు ఎంతో ఆప్యాయంగా ఈ ఉత్తరాలను వ్రాస్తారు. ప్రధాని వాటికి వెంటనే ప్రియమార జవాబులు వ్రాసి పంపుతారు.

కొంతమంది పిల్లలు వ్రాసే ఉత్తరాలలో పెద్దవాళ్ళ తోడ్పాటు ఉన్నట్టు తెలుస్తూవుంటుంది. అటువంటి లేఖల్లో తల్లిదండ్రులు సేవా నిబంధనలు బాగుండలేదని వాటిని సరిదిద్దవలసిందిగా ప్రధాని తోడ్పాటు కల్గించుకోవాలని అభ్యర్థనలు వస్తాయి.

ప్రధానికి బాలచిత్రకారుల వద్దనుండి బహుమతులుకూడా వస్తూవుంటాయి. వారు తమ లేఖలతోపాటు పెయింటింగ్‌లు, స్కెచ్‌లు పంపుతారు.

చాలామంది పిల్లలు భారతదేశంలోని బొమ్మలు కావాలని అడుగుతారు. ప్రధానిగారి ఫోటోలు, సంతకంచేసిన ఫోటోలు, వాటిలు, విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం మున్నగువాటినికూడా వారు కోరుతూ వుంటారు.

జపాన్, రష్యా, అమెరికా, బ్రిటన్ బాలలు మన పిల్లలకు వ్రాసే లేఖల్లో బొమ్మలకోసం, భారత సమాచారంకోసం అభ్యర్థనలు వస్తూవుంటాయి. భారత బాలలు కూడా బొమ్మలు కావాలని, భారత విదేశీ తపాలా బిళ్ళలు కావాలని వారికి ఉత్తరాలు వ్రాస్తూవుంటారు. పాకిస్తాన్ బాలలు వారి ఫోటోలు, తపాలా బిళ్ళకోసం అభ్యర్థిస్తారు.

అమెరికా, బ్రిటన్, రష్యా, జపాన్, ఫిలిప్పీన్స్ బాలలు భారత వాతావరణం, ప్రజలు, పట్టణాలు, ప్రజల అలవాటు ఏ విధంగా ఉంటాయో తెలియజేయమంటారు.

కొద్దిమంది విద్యాభ్యాసానికి భారత్‌కు రావటానికి ఆసక్తిని ప్రదర్శిస్తారు. అందుకు సదుపాయాలను కల్గించవలసిందిగా కోరతారు. భారత దేశంలోని బాలలు విద్యాభ్యాసానికి ఉపకార వేతనాలు, ఆర్థిక సహాయాన్ని కోరుతూ వుంటారు. దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి ఇట్టి అభ్యర్థనలు వస్తుంటాయి. ఎక్కువగా ఢిల్లీనుండి వస్తాయి.

అంగవైకల్యులైన బాలలు కృత్రిమకాళ్ళు కావాలంటూ ఉత్తరాలు వ్రాస్తారు. ఇటువంటి అభ్యర్థనలు ముఖ్యంగా కేరళనుంచి వస్తాయి.

కొంతమంది ఏ కోర్సులో చేరాలో ప్రధాని సలహాను అడుగుతారు. విద్యా సంస్థల్లో ప్రవేశం దొరకటానికి వడే చిక్కులు, పరీక్షలలో కృతార్థులు కాకపోవటంగూర్చికూడా వారు వ్రాస్తూవుంటారు.

బాలల వ్యాయామమైన కోర్కెలను ప్రధాని తీరుస్తారు.

# పాశ్చాత్య విమానాలతో సమష్టి విన్యాసాలకు భారత్ సంసిద్ధత

## విమానబలాలకు ఉత్తర్వు: రాడార్ల తరలింపుకు అమెరికా సన్నాహం: బ్రిటన్‌చే కూడా పథకం తయారు

న్యూఢిల్లీ, జూలై 22 :

అకోబర్‌లోకాని, నవంబర్ ఆరంభంలోకాని బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులతో కలిసి విన్యాసాలు జరిపేందుకు సర్వసంసిద్ధులై వుండవలసిందని భారత వైమానికదళం హెచ్చరించబడింది.

సమష్టి విన్యాసాలపై వామపక్షవారు చేస్తున్న ఖండనను భారత్ ప్రభుత్వం ఖాతరు చెయ్యదలచలేదని యిప్పుడు స్పష్టమైనది. భారత వైమానికదళం సభ్యులకు అధికారులకు ఉన్నతశిక్షణ నివ్వడంద్వారా దళ బలమును వృద్ధిపరచేందుకు కేంద్రప్రభుత్వం కృతనిశ్చయమైనట్లు కూడా విదితమైనది.

రాత్రివేళల యుద్ధవిమానాల విహారంలో శిక్షణ చాలాచాలా అవసరమని ప్రవీణులు భావిస్తున్నారు రాడార్ వ్యవస్థను అభివృద్ధి పరచేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నవి.

అవసరపడితే, ఆధునిక రాడార్ సామగ్రి భారత్ చేరాలంటే దేశరక్షణ సమితి అమెరికా విమానదళం తమ సంచార రాడార్‌లను సమస్త సన్నాహాలతో పంపేందుకు సిద్ధంగావున్నది. ఇవి ప్రపంచరక్షణకు ఉద్దేశించిన సామగ్రి అయినందున ఒకవేళ ఢిల్లీ కోరినా శాశ్వతంగా భారత్‌లోనే వుండదనీ తీలుపడదని అంటున్నారు.

బ్రిటిష్ వైమానిక దళంవారు న్యూఢిల్లీకి సమకూర్చవలసిన స్కాడ్రనులు, పరికరాలు గురించి వివరాలు, జాబితా ఇప్పుడు తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

వాటి వినియోగంపై ఒక పథకాన్ని సిద్ధపరుస్తున్నారని లండన్‌నుంచి వార్తలు అందినవి.

జెట్ యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు నడపడంలో భారత వైమానికదళ పైలట్‌లు మరికొంతమందికి శిక్షణ యిచ్చేందుకు భారత్‌కు బ్రిటన్ ఒక ప్రతిపాదన చెయ్యనున్నట్లు కూడా తెలియవచ్చింది.

హిందూస్తాన్ విమానసిద్ధాంత కర్మాగారంలో మార్క్-2 విమానాలు తయారీ సాంకేతిక సహాయాన్ని బ్రిటన్ ఉత్తేజిక చెయ్యదలచింది.

ఆయుధోత్పత్తి కేంద్రనిర్మాణంలో సాంకేతికవిషయాలలో భారత్‌కు సహాయ పడేందుకు బ్రిటన్ త్వరలోనే తగు నిర్ణయం చెయ్యబోతున్నది.

రావల్పిండిలో చైనీయుల ప్రాబల్యం పెరిగినందున పాకిస్తాన్‌కు పాశ్చాత్యరాష్ట్రాలు అయుధసహాయాన్ని హెచ్చరించవచ్చునని అనుకొంటున్నారు.

చైనావల్ల పాకిస్తాన్ మోజును అదుపుకంసి తగ్గించగలమని బ్రిటన్, అమెరికాలు యిప్పటికీ ఆశిస్తాయి పడుతున్నవి. ఇందుకు ఒక విధానాన్ని అని రూపొందిస్తున్నవి కూడా.

## మాస్కోలో భారతీయ నర్తకబృందంప్రదర్శనలు

మాస్కో, జూలై 20 : భారతీయ నర్తకబృందం ఇక్కడ ఒక వారంరోజులు ప్రదర్శనలివ్వదలిచింది. ఇవాళ జానపదనృత్యాలు రామాయణ నృత్యరూపకాలతో ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. రష్యా బృందం ఆరు సంవత్సరాలక్రితం మాస్కోలో ప్రదర్శనలిచ్చింది.

భారతదేశంలో గాల్‌బ్రేత్ స్థానే కొత్తగా అమెరికన్ రాయబారిగా నియమితులయిన ఛెస్టర్ బౌల్స్ 19 వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు, తన అధికార పత్రాలను సమర్పించారు.

## పప్లోగాలో జడివాన

### అనేకమంది మృతి : హోటళ్లు ఇళ్లు ధ్వంసం

శ్రీనగర్, జూలై 20 : ఈ సాయంత్రము ఆకస్మాత్తుగా సంభవించిన కుంభవృష్టివల్ల, యాత్రా కేంద్రమైన పహల్గాంలో, హోటళ్లు, షాపులు, గుడారాలు కొట్టుకుపోయాయి. ప్రాణనష్టం కూడా సంభవించినట్లు ఇక్కడి అందిన అధికార సమాచారంవల్ల తెలిసింది.

అనేక రోడ్లు కొట్టుకుపోయాయి. ధ్వంసమైన భవనాల్లో ఫైన్‌వ్యూ హోటల్ కూడా ఉంది. ఇది అతి నాజూకైన హోటల్.

## బ్రిటిష్ పరుకు నౌకలధ్వంస: 22 మంది మృతి

### సెంట్ లారెన్స్ నదిలో దుర్ఘటన

క్విబెక్ (కెనడా), జులై 21 : ఇక్కడికి 30 మైళ్ళలో ఉన్న సెంట్ లారెన్స్ నదిలో రెండు బ్రిటిష్ నౌకలు ఢీకొనడం వల్ల 22 మంది చనిపోయారు.

గత 50 ఏళ్ళలో ఈ నదిలో ఇంత ఘోరమైన ప్రమాదం సంభవించలేదు.

తాజాగా అందిన వర్తమానం ప్రకారం 22 శవాలు కన్పించాయని, ప్రమాదానికి గురియైన నావలని రక్షించే కార్యక్రమాలు ప్రారంభమైనాయని తెలిసింది.

ఢీకొన్న రెండు నౌకలు బ్రిటోనికా 13 వేల టన్నులది; రూనాక్‌హెడ్ 6 వేల టన్నులది. బ్రిటోనికా నౌకలో మొత్తం 49 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బ్రిటిష్‌వారు తతిమ్మా వారు చైనీయులు. రూనాక్‌లో 45 మంది సిబ్బంది ఉన్నారు. బ్రిటోనికాకు చెందిన 9 మంది సిబ్బందిని మ్యాక్సర్ జాన్‌స్పాగ్‌నవో, రూనాక్‌హెడ్, మరో పరుకునౌక 'బ్రిడ్విల్లో' రక్షించాయి.

ఇంకో 30 మందిని ఆ ప్రాంతంలోఉన్న ఇతర నౌకలు కాపాడాయి.

బ్రిటోనికా ఇనుపఖనిజం వేసుకుని పనికి ఎగుమతి చెయ్యబడగా, దట్టమైన పొగమంచులో తెలియక రూనాక్‌హెడ్‌తో ఢీకొన్నది. నదిలో కొండమాదిరిగా బ్రిటోనికా నగం మునిగిందని, బ్రతికి బయటపడి ఒకరు చెప్పారు. రూనాక్‌హెడ్ బాగాదెబ్బతిన్నా, క్విబెక్‌లేవు పారగలిగింది.

## క్రుశ్చేవ్ 3-వ ప్రజాశత్రువు : చైనానింద; ప్రథమశత్రువు కెనెడీ: ద్వితీయుడు నెహ్రూ

హాంకాంగ్, జులై 20 : దక్షిణచైనాలో జరిగిన రాజకీయ సమావేశాలలో చైనా కమ్యూనిస్టు అధికారులు సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను "మూడవ ప్రజాశత్రువు"గా అభివర్ణించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

పెకింగ్ దృష్టిలో మొదటి, రెండవ ప్రజాశత్రువులు అమెరికా అధ్యక్షుడు కెనెడీ. భారతప్రధాని శ్రీ నెహ్రూ అని కోమింటాంగ్ అభిమాన వార్తా పత్రిక "న్యూలైఫ్ ఈవెనింగ్ పోస్ట్" ప్రకటించింది.

ఆరునెలలనుంచి చైనా కమ్యూనిస్టులు క్రుశ్చేవ్‌ను బాహాటంగా శత్రువుగా పేర్కొన్నారనీ, పాఠశాలల్లోనూ క్రుశ్చేవ్ చిత్రపటాలు తొలగించి ధ్వంసంచేశారనీకూడా ఆ పత్రిక తెలియజేసింది.

## మాస్కోలో భారతీయ నర్తకబృందంప్రదర్శనలు

మాస్కో, జూలై 20 : భారతీయ నర్తకబృందం ఇక్కడ ఒక వారంరోజులు ప్రదర్శనలివ్వదలిచింది. ఇవాళ జానపదనృత్యాలు రామాయణ నృత్యరూపకాలతో ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. రష్యా బృందం ఆరు సంవత్సరాలక్రితం మాస్కోలో ప్రదర్శనలిచ్చింది.

# ప్రజాసోషలిస్టుపార్టీ భవిష్యత్కార్యక్రమం

## ఆదర్శాలకేప్రాధాన్యమిస్తామనిజోషిప్రకటన

### నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ విఫలమైందని ప్రతిపక్షాలు ప్రజలకు దారిచూపాలని విజ్ఞప్తి

విజయవాడ, జులై 21 : భవిష్యత్ కార్యక్రమంలో తమపార్టీ ఆచరణకన్నా ఆదర్శాలకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నేడిక్కడ చెప్పారు.

పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూ నాయకత్వాన కాంగ్రెసు ప్రజాస్వామ్య సామ్యవాద ఆదర్శాన్ని ఆచరణలో పెట్టలేకపోవడం వివాదకమని శ్రీ జోషి అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు : "పార్టీసంబంధాలతో నిమిత్తములేకుండ, స్వాతంత్ర్యాన్నే గాకుండా ప్రజాస్వామ్య జీవిత విధానాన్నికూడా రక్షించుకునేందుకు దేశప్రజలంతా ఒకటిగా ప్రధాని నెహ్రూకు అండగా నిలిచినప్పుడు, ఈ ప్రజాస్వామ్య సామ్యవాద ఆదర్శాన్ని అమలు జరపడంలో ప్రధాని ఆసక్తి ఎంతవరకు ఉన్నది పరీక్షించేందుకే చైనాదురాక్రమణ చక్కని అవకాశాన్ని కల్పించింది.

పార్టీని బలపరచుకునేందుకు మాత్రమే కాంగ్రెసు ఆత్మయికపరిస్థితిని వినియోగించుకున్నది. ఈ పరిస్థితులలో, ప్రజాశక్తిని సమీకరించి సరైన దోవలో పెట్టడం విధిగా మా పార్టీ భావించింది. ప్రజలలో అభీష్టము, మంచి వాతావరణము లేకపోతే చైనా దురాక్రమణను గట్టి గానెదుర్కొనే దుకు బ్రిటన్, అమెరికాలు సమకూర్చే ఆయుధాలు సహాయపడజాలవు.

కాంగ్రెసు పరిపాలనలో పడుతూలేస్తూ గడిపాము ప్రజలకు నిర్మలమైన పరిపాలనను కాంగ్రెసు సమకూర్చలేకపోయింది. అందుచేతనే, ప్రజాస్వామ్య సామ్యవాదంలో ప్రజలకు విశ్వాసం కల్పించలేకపోయిన ప్రధానిని పూర్తిగా జీనామా యివ్వాలని మేము కోరాము. గమనిక ప్రజలమనసైన దోవన నడవటం ప్రతిపక్షాల విధ్యుక్త ధర్మము. ప్రజలు అనుసరించవలసిన జీవిత సంధాను ప్రజాసోషలిస్టు పార్టీ ప్రజలకు చూపదలచింది. రేపుకోసమే ఆదర్శాలకంటే ఆచరణ అంశానికే ఎక్కువ ప్రాధాన్యత యిస్తుటకు నిర్ణయించింది. నచ్చే జనరల్ ఎన్నిక లప్పటికి—ఈ వాలుగేళ్ల వ్యవధిని ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని ప్రజలకు బోధించుటకు, పార్టీ కార్యకర్తలకు తదనుగుణమైన శిక్షణ నిచ్చుటకు ప్రజలలో దీక్షాభావాన్ని కల్పించుటకు వినియోగించవలసిందిగా మా పార్టీ, కమ్యూనిస్టులను ఎదుర్కొనేందుకు ఇదొక్కటే మార్గము.

ఆదర్శాలకు, క్రమశిక్షణాత్మకమైన పరిపాలకు అంకితమైన ప్రభుత్వం కావాలని కోరుతున్నాము. ఈ లక్ష్యసాధనకు అవసరమైన మార్గాలన్నిటిని అనుసరించడం మాది. అందుకే భవిష్యత్ కార్యక్రమంలో ఆచరణకన్నా ఆదర్శాలకే ప్రాధాన్యం. దురదృష్టవశాత్తు జరుగుకుడా మాచేందుకు, న్యాయానికి పాడాటాన్ని త్వరలో మా పార్టీ ప్రారంభిస్తుంది. పార్టీలో వచ్చే ఈ నూతన చైతన్యాన్ని స్వాగతంగా చూడరాదు. న్యాయమైన తమ కోర్కెలను తీర్చుకోవాలనేభావం ప్రజల్లో కల్పించాలే; అయితే బాధ్యతనుగూడా గుర్తించవలెయారి. ప్రజలను సహకార మనస్కులయ్యేట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. ఆకాశాన్నంటుతున్న ధరలు, అవినీతి, అధిక జీవనవ్యయం మొదలైన చెడుగులకు సమర్థవంతమైన పరిష్కారమార్గము. బ్లాక్‌మార్కెట్‌లో అమ్మేవారికు సరకు నివ్వకూడదు. సహకార సంఘాలుండే కొనాలి. మంత్రులచే భవనాల ఫ్రారంభోత్సవాలలాంటి వ్యర్థ కార్యక్రమాలు లేకుండా మానాలి."

విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ జోషి యిలా అన్నారు: "ఆత్మయిక పరిస్థితి వాతావరణ కార్యక్రమాలు ఒడుకుండా చూసేందుకు ఉపయోగిస్తే ఆత్మయిక పరిస్థితి కొనసాగినంతకు నేను వ్యతిరేకిగాను కాని అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తాను.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల విలీనమే నా అభీష్టము. పక్షులు, నిర్బంధ డిపాజిట్ పథకాలపై కమ్యూనిస్టులతో కలిసి సమష్టిగా పోరాటం సాగిస్తాను శ్రీ మధుదండవతే యిటీవల ప్రకటించడం విచారకరం. అది సోషలిస్టు, పి. ఎస్. పి ల విలీనానికి లోపాదారి కాబాలదు. కమూనిస్టులతో ఏరాటి సంబంధాన్ని అయినా మాపార్టీ వ్యతిరేకిస్తుంది."

# దక్షిణాఫ్రికా బహిష్కారం

## టాంగనీకా అధ్యక్షుని వైముఖ్యం

న్యూయార్క్, జూలై 21 : "దక్షిణాఫ్రికాను సమితినుండి వెళ్ళగొట్టించేకన్నా, జాతి విచక్షణ విధానాన్ని అది మార్చుకునేట్లు ప్రయత్నిస్తాను అని టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే గతరాత్రి ఇక్కడ పెల్వెజస్ ఇంటర్వ్యూలో చెప్పారు.

"పరస్పరాభిప్రాయాన్ని పూర్తిగా తృప్తికరించడానికి దక్షిణాఫ్రికా నిశ్చయించుకున్నట్లయితే, దానిని వెలివేయాలనే ప్రతిపాదనను నేను బలపరుస్తా" నని కూడా ఆయన విశదం చేశారు.

అంగోలా విషయం ప్రస్తావించి అక్కడి స్వాతంత్ర్యయోధులకు అంగబలం ఆయుధబలం సమకూర్చడానికే తమదేశం సిద్ధంగా ఉన్నదనీ అలాగైతే ఇంతవరకు తమకు ఎలాంటి సాయపడ్డారనే దేనని చెప్పారు. అమెరికాలో జాతి విద్వేషంపై మీ అభిప్రాయ మేమిటని అడగ్గా దక్షిణాఫ్రికాకు అమెరికా పోలిక లేమాత్రం లేదని, అమెరికా జాతి విచక్షణ సమస్య త్వరగానే పరిష్కారమవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

"దక్షిణాఫ్రికాలో జాతి విద్వేషం, అతిక్రమత విశ్వాసంలా సాగుతోంది. ఆ విధానాన్ని సమర్థించుకోడానికి బైబిల్ గ్రంథాన్ని ప్రమాణంగా కూడా ఉదహరిస్తున్నారు అక్కడ జాతి విచక్షణ ఒక దుర్మతి, ఒక ప్రమాదకరమైనది. ఇక్కడ దాన్ని ప్రమాణకరంగ గుర్తించాం. దాన్ని నిర్మూలించడానికి ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారు కాబట్టి ఇక్కడ త్వరగా, శాంతియుతంగా పరిష్కారమవుతుందనే నా ఆశ."

రష్యా-చైనా సిద్ధాంత విభేదాలనంగతి ప్రస్తావించగా, ఈ విభేదాల ప్రభావం ఆఫ్రికాపై ఆశ్చర్యకరంగా ఉండకపోవచ్చని, ఆఫ్రికా ఐక్యతనుపై పూర్తిగా తటస్థంగా ఉన్నదనే తన భావమని, అటు రష్యాకు, ఇటు చైనాకు స్నేహంగా ఉంటామని అన్నారు.

కమ్యూనిస్టు చైనానుండి ఆరి కనపోయాం స్వీకరిస్తారా అంటే, వీరిదమైన తటపటాయింపు లేకుండా ఇటు చైనానుండి, అటు రష్యనుండికూడా స్వీకరిస్తామన్నారు.

## మీ దీక్ష మన దేశానికి రక్ష

# విద్యుత్ సంఘాలకు ప్రాంతీయ, అఖిలభారత వ్యవస్థల ఏర్పాటు

## విద్యుత్ సర్వే సంఘాల సిఫారసు

న్యూఢిల్లీ, జూలై 26 :

విద్యుత్ వుత్పత్తి ప్రసారశక్తిని వృద్ధిచేసి, సమన్వయంచేసే నిమిత్తము ప్రాంతీయ, అఖిలభారత విద్యుత్ గ్రిడ్‌ల నిర్మాణమునకు చర్యలను తక్షణము తీసుకోవాలని విద్యుచ్ఛక్తి, ఎనర్జీ సర్వేకమిటీలు సిఫార్సు చేశాయి. ఆరురోజులనుండి జరుగుతున్న ఈ సమావేశాలు నేడు ముగిశాయి.

దేశంలో విద్యుచ్ఛక్తి, ఎనర్జీలను సర్వే చేయడానికిగాను కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ రెండుసంఘాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకటి విద్యుచ్ఛక్తికి, మరొకటి ఎనర్జీకి సంబంధించినవి.

దేశాన్ని విద్యుచ్ఛక్తిప్రాంతాలుగా విభజించేందుగ్రమురస్థాయిలోని విద్యుత్ వ్యవస్థలు సమన్వయం చేయవలసిన ఒకే ప్రాంతంలోవుండేవిధంగా ప్రాంతీయ హద్దులగూర్చి పరిశీలించాలని విద్యుచ్ఛక్తికి సంబంధించిన సంఘంవారు అభిప్రాయపడ్డారు.

ప్రయోగాత్మక విద్యుత్ సంస్థలు ఎక్కువ వనరున్న ప్రాంతాలలో ఈ సంస్థలు ఆ ప్రాంతీయ విద్యుత్సమన్వయంలో పూర్తిభాగస్వాములుగ వ్యవహరించాలనీ అమూల్యమైన వారి దీర్ఘకాల అనుభవమును వినియోగించుకోవాలనికూడా ఆ సంఘం వారు భావించారు.

గిట్టుబాటుగాను, ప్రాంతీయప్రభావంలో ఇమిడిపోకుండాను వ్యవహరించేటట్లు ప్రవేశపెట్టిన విద్యుత్ వుత్పత్తి సౌందర్యాల విస్తరణను సంఘం వారు సిఫార్సుచేశారు.

విద్యుత్ అభివృద్ధి కుంటుపడకుండా వుండేందుకు నిమిత్తము విద్యుత్ కార్మికుల వివాదాలగూర్చి పరిశీలించగోరుకూ విద్యుచ్ఛక్తి సర్వేసంఘం ఒక తీర్మానంచేసింది. విద్యుత్ పరికరాలవుత్పత్తి కర్మాగారాలను సరఫరా అవసరాలతో సమన్వయంచేయాలని కూడా తీర్మానంలో కోరారు.

ఎనర్జీ సంఘంవారు విద్యుత్ వ్యవస్థల నిర్మాణ, నిర్వహణలకు అనుభవజ్ఞులైన సర్వేకి సంబంధించిన నిపుణులకు అత్యంత ప్రాధాన్యము ఇస్తున్నారు. వనరుల సంఘం సభ్యుడు శ్రీ యం. ఎస్. ధార్ అధ్యక్షతను పరిశీలనను కొనసాగించుటకు ఒక కార్యవర్గ బృందమును ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు.

నాల్గవ ప్రణాళిక అవసరాలకు అనుగుణముగా భారీవిద్యుత్ కర్మాగారాల వుత్పత్తి కార్యక్రమాలను సర్దుపాటు చేసుకోవడమే కాకుండా భారీ విద్యుత్ పరికరాల వుత్పత్తి, దిగుమతి విషయమై ఎక్కువ శ్రద్ధ చూపించాలని అభిప్రాయపడ్డారు.

కేంద్ర ప్రభుత్వములోని వివిధ శాఖలు నాల్గవ ప్రణాళికలో ఎంత విద్యుచ్ఛక్తి వుత్పత్తిగావాలో నిర్ణయించి సర్వే అందరు అవసరమైన సమాచారాన్ని వెంటనే మంజూరు చేస్తే, అవి వెంటనే పనిచేయుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనికూడ

# క్రీడారంగం

## మద్రాసు ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్ర జట్టు: జుల్కికర్ కెప్టెన్

హైదరాబాద్, జులై 21: మద్రాసులో జరుగుతున్న రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డ్ టోర్నమెంటులో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టుకు జుల్కికర్ (ఆంధ్రప్రదేశ్ పోలీస్) నాయకుడుగా ఎన్నికైనారు. 22 వ తేదీన ఈజట్టు మద్రాసుకు బయలుదేరుతున్నది.

ఆంధ్రజట్టులో ఇంకా క్రింది ఆటగాళ్ళు గలరు:

సలీమ్, ఆజాద్, కిషన్‌రాజ్, కలీమ్, సయ్యూమ్, ఆజమ్ (జూనియర్), సాలె (జూనియర్), అప్జల్, ఐజాక్, జఫర్, యూనస్ ఖాన్, ఎడ్వర్డ్, మహమ్మద్‌యూనస్, సుభాన్ జీప్సీ.

స్టాండ్‌బైలు: ఇక్బాల్, ఆబాద్, జయరాం సీటర్.

ఈ జట్టుకు ఘౌసుద్దీన్ మేనేజరుగా వ్యవహరిస్తారు.

శనివారంనాడు మద్రాసులో సికిందరాబాద్ జట్టు బి. ఎం. ఇ. సెంటర్, మద్రాసు పోర్ట్ ట్రస్టును ఒకే ఒక గోలుతో ఓడించింది.

## కృష్ణన్ పై ఎమర్సన్ గెలుపు

### పట్రాంజలిచే స్టోలే ఓటమి

గాస్టాడ్ (స్విట్జర్లాండ్), జూలై 20: నేడిక్కడ సిన్స్ హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలో ఆస్ట్రేలియా ఆటగాడు గాయ్ ఎమర్సన్ భారత మేటిఆటగాడు ఆర్. కృష్ణన్‌ను 6-2, 6-2 గేములతో ఓడించి ఫైనల్సులో అడుగుపెట్టాడు.

రెండవ సెమిఫైనల్‌లో ఆస్ట్రేలియను స్కోలెప్ (వింబుల్డన్ రన్నర్‌అప్) ఇటలీ ఆటగాడు పట్రాంజలీ 10-8, 6-3 గేములతో గెలుపొందారు.

### ముఖర్జీ ఓటమి

లండన్‌లో జరుగుతున్న ఎస్సెక్స్ లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో శనివారం నాడు జయదీప్ ముఖర్జీని జాన్ ఫ్రేజర్ (ఆస్ట్రేలియా) 6-3, 6-2 గేములతో ఓడించారు.

### బ్రిటన్ గెలుపు

బ్రిస్టల్‌లో జరుగుతున్న డేవిస్‌కప్ ఐరోపా మండలం సెమిఫైనల్స్‌లో బ్రిటన్ స్పెయిన్‌ను 4-1 మ్యాచీలతో ఓడించివేసింది

## మద్రాసులో రత్నం చెస్ పోటీలు

మద్రాసు, జులై 21 రత్నం స్మారక చతురంగ పోటీలు చెన్నపురి ఆంధ్రమహాసభలో నిన్నటినుంచి జరుగుతున్నవి.

డాక్టర్ ఎమ్. ఎస్. గిరి పోటీలను ప్రారంభించారు.

శ్రీ టి. ఏ. నూరి పోటీదారులకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎమ్. ఆరన్‌తోసహా 34 మంది ఈపోటీలో పాల్గొంటున్నారు.

## బలూచిస్తాన్‌లో పాక్ అధికారుల దమననీతి

### దర్యాప్తుకు ప్రతిపక్షాలలచే సంఘం ఏర్పాటు

రావల్పిండి, జులై 19: బలూచిస్తాన్‌లో "దమననీతిని" అమలు జరుపుతున్నారంటూ వచ్చిన ఆరోపణలనుగూర్చి దర్యాప్తు జరపడానికి పాకిస్తాన్ జాతీయశాసనసభలోని ప్రతిపక్షాలు నలుగురుసభ్యులతో ఒక సంఘాన్ని నియమించాయి. ఈ సంఘం ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తుంది.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి ప్రతిపక్షనాయకుడు సర్దార్ బహాదూర్‌సింగ్ అధ్యక్షత వహించారు.

జాతీయశాసనసభలో బలూచిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు సభ్యులపైన ప్రస్తుతం రకరకాల క్రిమినల్ చార్జీస్ ఉన్నాయి. మెంగాల్, మర్రీ తెగలలో వారికున్న "సర్దార్" (నాయకత్వం) రద్దు చేయబడింది.

## విద్యుత్ చౌర్యం పోతేనే రేట్ల తగ్గింపు సాధ్యం

### రాష్ట్ర విదుచ్ఛక్తి మండలి అధ్యక్షుని జవాబు

### లఘు పరిశ్రమలకు అమ్మకం పన్ను నుంచి సబ్సిడీకి తోడ్పడతామని హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ: జూలై 20: విద్యుత్ నాడకందార్లు ముఖ్యంగా మిల్లర్లు విద్యుచ్ఛక్తిని దొంగతనంగా ఉపయోగించడంవల్ల రాష్ట్రములో 30 లక్షలు నష్టం వస్తున్నదనీ, ఈదొంగతనం పోతే విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించడానికి తమ కర్తవ్యతరం లేదనీ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ చెప్పారు.

పరిశ్రమలకు అధికంగా సరఫరాచేస్తున్న విద్యుచ్ఛక్తివల్ల రాష్ట్రప్రభుత్వం పొందుతున్న అమ్మకంపన్నులో కొంతభాగాన్ని సబ్సిడీగా ఇవ్వవలసినదని (ప్రభుత్వాన్ని కోరమని, ఇందుకు తాముకూడ లోడ్పడగలమని శ్రీ జె. వి. నరసింగరావు నేటిసాయంకాలం ఇక్కడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమలదారులకు సలహా ఇచ్చారు.

విజయవాడలో విద్యుచ్ఛక్తి వంపిణీ విధానాన్ని సరిదిద్దడానికి రు. 10 లక్షలు ఖర్చు అగాగలదనీ, దీని ప్రస్తుతం బోర్డు భరించే స్థితిలో లేదనీ, పురపాలకసంఘం ఋణంఇస్తేయిది తక్షణమే చేయగలమనీ కూడ ఆయన చెప్పారు.

రాష్ట్ర లఘుపరిశ్రమల సంఘాధ్యక్షుడు శ్రీ వి. రామకృష్ణ సభకు అధ్యక్షత వహిస్తూ కొత్తరేట్లవల్ల పరిశ్రమలన్నీ ఎంతో దెబ్బతిన్నాయనీ, రాష్ట్రంలోపరిశ్రమల అభివృద్ధికి ఆటంకం కలగుతున్నదనీ అన్నారు. పదిహార్స్ పవర్‌లోడ్ కావాలంటే విద్యుచ్ఛక్తి బోర్డుకు రు 3500 స్వచ్ఛంద ఋణం ఇవ్వవలసి ఉన్నదనీ చిన్నారులో ఒకరు రు 10 లక్షలో పరిశ్రమను నెలకొల్పుదామనుకొంటే ఆయనను రు 15 లక్షలవరకు స్వచ్ఛంద ఋణం ఇవ్వవలసినదిగా బోర్డు కోరినట్లు తెలిసిందనీ, ఇదువల్ల రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం పోతోందనీ అన్నారు.

సంఘం తరఫున శ్రీనరసింగరావుకు రాష్ట్ర లఘుపరిశ్రమలసంఘ కార్యదర్శి శ్రీ చలపతిరావు విజ్ఞాపనను సమర్పిస్తూ విద్యుత్ ఉత్పత్తి ఖర్చులను పరిశీలించి వంపిణీకి ప్రాతిపదికను నిర్ణయించడానికి పారిశ్రామికులతోను, సాంకేతికులతోను ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

పరిశ్రమలకు విద్యుత్‌ను డొమెస్టిక్ ఛార్జీలు వసూలుచేస్తున్నారనీ, దీనిని పారిశ్రామిక ఛార్జీలకింద మార్చవలసినదనీ శ్రీ సుబ్బారావు కోరారు.

శ్రీ నరసింగరావు మాట్లాడుతూ తాము మంత్రిగా ఉన్నప్పుడు విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటుకాకుండా చూశామనీ, ఆ సమయంలో దక్షిణాదిరాష్ట్రాలు ఆంధ్ర, మైసూరు, మద్రాసు ఒరిస్సా రాష్ట్రాలు ఈ బోర్డుల ఏర్పాటును వ్యతిరేకించాగా ఉత్తరాది రాష్ట్రాలు ఏర్పాటు చేసినందున కేంద్రప్రభుత్వాన్ని ఛిక్కరించకుండా తాముకూడ తలఒంచవలసి వచ్చిందనీ అన్నారు. అయితే ఈ బోర్డును ఏర్పాటు చేయమనీ, ఆంధ్రలో కూడ బోర్డు ఉన్నదని కేంద్రప్రభుత్వం భావించేట్టు చూడమనీ కేంద్రమంత్రి అన్నారనీ, కేంద్రం ఒత్తిడిపైనే ఈ ఏర్పాటు జరిగిందని అన్నారు. బోర్డుకు ఇదివరలో వాణిజ్య దృక్పథం లేదనీ, కేంద్రం పట్టుదలపై దీనిని వాణిజ్యసంస్థగా రూపొందించవలసి వచ్చినదనీ ఆయన చెప్పారు.

విద్యుత్ రేట్లను ఇప్పుడు పెంచడంలో తమ అధికారులు తప్పు చేశారనే మొదట భావించాననీ, కాని అధికారులు చెప్పిన విషయాలను, ఇతర సంగతులను పరిశీలించిన తర్వాత రేట్లు పెంచడం సమంజసమన్న అభిప్రాయానికి వచ్చాననీ ఆయన అన్నారు. రేట్లను పెంచిన తర్వాత వచ్చే ఆదాయం రు 13.5 కోట్లు అన్నారు.

బోర్డు తీసికొంటున్న స్వచ్ఛంద ఋణాన్ని ప్రస్తావించి వ్యవసాయ కార్యక్రమాలకు లూ ఋణాలు తీసికోవడం లేదన్నారు. అయితే ఋణాలన్నా వత్తిడి లేదనీ శ్రీ సంజీవరెడ్డి సుబ్బారెడ్డి సలహా ఇచ్చారనీ, దీని ప్రకారం ఉత్తర్వులు జారీ చేశామనీ చెప్పారు వ్యవసాయేతర వసూలు రు 400 కు లోపుగా ఉన్న వాటినుంచి కూడ లూ ఋణం వసూలు చేయవద్దన్నామన్నారు. కొత్త రేట్లవల్ల 75% పరకు గృహోపయోగ విద్యుచ్ఛక్తి వాడుకదారులు నష్టంపొందడం లేదనీ, దీనికి కారణం 25 యూనిట్లుమించి వారు ఉపయోగించక పోవడమేనని అన్నారు.

విద్యుచ్ఛక్తిని పరిశ్రమలకు అధికంగా సరఫరా చేస్తున్నందున ప్రభుత్వం పొందుతున్న అధిక అమ్మకం పన్నునుంచి లఘుపరిశ్రమలకు కొంతశాతం సబ్సిడీగా ఇవ్వాలని శ్రీ రామకృష్ణ ప్రభృతులు చేసిన సూచన బాగానే ఉన్నదనీ తాము భావిస్తున్నామనీ, ఈ విషయమై మీ కృషికి తాముకూడ సహాయం చేస్తామనీ ఆయన చెప్పారు.

విజయవాడలో విద్యుత్‌రేట్లు 1956 నాటికన్నా 40% హెచ్చాయనీ, కొన్నిచోట్ల ఇంతకన్నా అధికమయ్యాయనీ, అందువల్ల యిక్కడి పారుశ్రమ అదృష్టపంతులనీ అన్నారు. ఈ పట్టణంలో విద్యుత్ వంపిణీ విధానాన్ని సరిచేయడానికి రు 10 లక్షలు ఖర్చు జరుగుతుందనీ, ఈ ఖర్చును బోర్డు యిప్పుడు పెట్టలేదనీ, పురపాలకసంఘం అప్పు యిస్తే తక్షణమే యిది జరుగగలమనీ శ్రీ నరసింగరావు చెప్పారు.

### విద్యుత్ దొంగతనం; రైస్‌మిల్లర్లకు హెచ్చరిక

రైస్‌మిల్లర్లను ప్రస్తావించి, ప్రతి మిల్లులోను వేయి యూనిట్లు ఉపయోగిస్తారనీ, కాని కొన్ని మిల్లులలో నెల మొదటి ఆదురోజులు మాత్రమే మీటర్లు పనిచేసి, తక్కినరోజులు అసి పనిచేయడం మానివేస్తాయనీ, అక్రమం వస్తును ఉపయోగిస్తున్నయూనిట్లనుబట్టి విధిస్తున్నందున యీ విధంగా చేయడం ఎంతమాత్రం న్యాయం కాదనీ ఆయన హెచ్చరించారు. విద్యుచ్ఛక్తిని దొంగతనంగా ఉపయోగించడంవల్ల రాష్ట్రంలో రు 30 లక్షలు నష్టం వస్తున్నదనీ, యీ దొంగతనంపోతే రేట్లు తగ్గించడానికి తమ కర్తవ్యతరంలేదనీ అన్నారు. హైదరాబాదులోకూడా ఇలాటి దొంగతనం జరుగుతున్న దన్నారు.

## కామన్‌వెల్తు విశ్వవిద్యాలయమహాసభ

### ఉన్నత విద్యా విషయంలో సహకారంపై చర్చలు

లండన్, జులై 18: కామన్‌వెల్తు విశ్వవిద్యాలయాల 9 వ పంచవార్షిక మహాసభలో ఉన్నత విద్యాభివృద్ధి సమస్యలనుగురించి, ఇందులో కామన్‌వెల్తు రాజ్యాలమధ్య స్నేహిత సహకారవసర్యాన్నిగురించి చర్చలు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది. ఈ మహాసభ చర్చలు ఈ వారంలో ముగింపుకు వస్తాయి.

ఇప్పుడు ఈ కాంగ్రెస్ ఎటువంటి తీర్మానాలు చేయదు. ఎటువంటి పథకాలను ప్రకటించదు. అయినా కామన్‌వెల్తు దేశాలమధ్య ఉన్నత విద్యా వ్యవహారాలను గురించి పరస్పరం తెలుసుకునేందుకు ఈ మహాసభ ఒక వేదికగా వుంటుంది. దీని విలువ అంతా ఇక్కడేవుంది.

ఈ మహాసభలో ఒక ముఖ్య విషయంపై చర్చ జరుగుతోంది. ఇతర దేశాలనుంచి బ్రిటనుకు చదువుకునేందుకు వచ్చేవాళ్లు ఆక్స్‌ఫర్డ్ కేంబిడ్జి, లండన్, విశ్వ విద్యాలయాలలో చదువుదామనే వస్తున్నారు. కాని బ్రిటన్‌లో కొత్త విశ్వ విద్యలు ఎంకా కొన్ని వున్నాయి. కామన్‌వెల్తు దేశాలకు ఆ విశ్వ విద్యాలయాలలో గూడా ఉత్సాహం కల్గడం ఎట్లాగో ఇక్కడ చర్చిస్తబడుతున్నది.

అంతేగాక పరిశోధన విషయంలో గూడా వీరు ఒక పథకాన్నిగూర్చి ఆలోచిస్తున్నారు. ఒక విశ్వవిద్యాలయంలో పరిశోధనచేస్తున్న విద్యార్థికి ఇతర విద్యాలయాలలో గూడా సౌకర్యాలు కల్పనచేయడానికి సంబంధించింది ఈ పథకం.

అంతేగాక కొత్తగా వెలకొల్పబడుతున్న ఆఫ్రికన్ విశ్వవిద్యాలయాలకు అధ్యాపకులను సమకూర్చడం విషయమై గూడా ఈ సభవారు చర్చించారు.

ఈ మహాసభలో పాల్గొనడానికి డా॥లక్ష్మణస్వామి మొదలియార్ ఇచ్చటకు వచ్చారు. విద్యాభివృద్ధికి ఆయనచేసిన కృషికి గౌరవాన్ని ప్రకటిస్తూ లండన్ విశ్వవిద్యాలయం ఆయనకు "డాక్టర్ ఆఫ్ లాస్" గౌరవపట్టాన్ని బహూకరించింది. డా॥ మొదలియార్ వచ్చే వారంలో భారత్‌కు బయలుదేరుతున్నారు.

## రష్యనులు "ఊసరవిల్లి" భక్తులు

### చైనా ఆరోపణ: కెనెడీ "రంగులు"పై వ్యాఖ్య

పారిస్, జులై 21: అమెరికా అధ్యక్షుడు కెనెడి నైజం మారక రంగులుమార్చే ఊసరవిల్లివంటివారని, ఆయన నవధ్యక్షుడు అనుకొన్నవారని పొగుడుతున్న పెద్దలు (సోవియట్ నాయకులు) వర్ణజ్ఞానం శేషట్టివారి గురువారంనాడు బాలిలో జరిగిన ఆసియా, ఆఫ్రికా రచయితల మహాసభలో చైనా ప్రతినిధివర్గం నాయకుడు యుంగ్ షా ఆరోపించారు.

టాష్కెంట్‌లో ఆసియా ఆఫ్రికా రచయితల ప్రథమ మహాసభ జరిగినప్పుడు రష్యా సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణిని అనుసరించడం గమనార్హమనికూడా ఆయన అన్నారు.

## విజయవాడలయన్స్‌క్లబ్ డైరెక్టర్లు: కార్యవర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 20: స్థానిక లయన్స్ క్లబ్ 1963-64 సంవత్సరానికి యీ క్రిందివారు నూతన డైరెక్టరుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు—శ్రీ కె. సీతారామన్, ఉపాధ్యక్షులు—శ్రీ యుతులు ఎస్. ఎం. ఎం. ఖుద్దూస్, టి. వెంకయ్యనాయుడు, ఎం. కె. గుప్త; కార్యదర్శి—శ్రీ బి. జె. ప్రభాత; సంయుక్త కార్యదర్శి—శ్రీ పి. భోజరావు; కోశాధికారి—శ్రీ జె. చంద్రమౌళి; టైయిల్ ట్విస్టర్—శ్రీ కె. బాబూరావు, లయన్ టేమర్—శ్రీ పి. వారాయణరావు; డైరెక్టర్లు—శ్రీయుతులు వి. ఎస్. డి. పి. పుల్లారావు, టి. కె. ఎస్. జవన్, ఎ. పి. అక్కయ్య, బి. ఎస్. పాండాల్.

ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ఎస్. ఎస్. చారి ఎన్నికలను నిర్వహించారు.

క్లబ్ తరఫున బాలాజీపేట అగ్ని బాధితులకు రు 116 విరాళంగా ఇచ్చినట్లు శ్రీ సీతారామన్ తెలిపారు.

శ్రీ ఎస్. వి. శేషయ్య లూ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

## పంజాబ్ ఎంఎల్ఏపై అత్యాచారం

### కేంద్రం దర్యాప్తుకు విజ్ఞప్తి

కర్నూల్, జులై 20: గత బుధవారం తమపై జరిగిన అత్యాచారం విషయమై కేంద్రం దర్యాప్తుచేయించాలని శ్రీ రామ్ సుయరా ఎం. ఎల్. ఏ. కోరారు. నేడు అనుపత్రికా వారిని పత్రికా ప్రతినిధులు కలుసుకున్నారు. తమకు పంజాబ్ పోలీసులు చేసే దర్యాప్తులో నమ్మకంలేదని వారు స్పష్టం చేశారు.

ఈ విషయంలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు జరిపించబడుతుందని, దర్యాప్తు అధికారితోపాటు శ్రీ రాంపయర్ ఎంతమందిని ఎన్నుకుంటే అంతమందికాలిని దర్యాప్తుజరుపుతారని డెప్యూటీ కమీషనరు హామీఇస్తూ నేడు ప్రకటనచేశారు.

ఈ వ్యవహారానికి కారకుడైనట్టు ఆరోపింపబడుతున్న హుకుంచంద్ మకీ స్థిరాస్తిని జప్తు చేయవలసిందిగా జిల్లా మేజస్ట్రేటు నేడు ఉత్తర్విచ్చారు.

పోలీసులు నేడు రాష్ట్రంలో కొన్నిచోట్ల దాడిజరిపారుకాని కుకీకాడ తెలియరాలేదు. కుకీ అరెస్టుకు నిన్న వారంటులను జారీచేశారు.

కుకీ సహచరులుగా తెల్పబడుతున్న కర్నూల్‌లోని నుమారు 12 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ రాయపురా కోకుంటున్నట్టు ఆసుపత్రిలో చేసిన దర్యాప్తులు తెల్పుతున్నాయి.

### సంజీవయ్యపద్దకురాయబారం

న్యూఢిల్లీ, జులై 19: పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ రామ్‌సుయరాపై కటివల జరిగిన అఘాయిత్యం సందర్భంలో తొమ్మిదిమంది పంజాబ్ కాంగ్రెస్ శాసనసభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని ఈ విషయమై విచ్ఛలవిడితనమైన దర్యాప్తు జరిగేటట్లు చూడవలసినదిగా అభ్యర్థించారు ఈవ్యవహారంలో రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకొనగల ప్రమాదాన్నిగూడా నివారించవలసినదిగా వారు కోరారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై చేయబడిన ఆరోపణలనుగురించి ఉన్నతాధికారంతోగూడిన ఒకసంఘం చేత దర్యాప్తు జరిపించవలసినదిగాగూడా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి తాము కోరిఉన్నట్లు ఈ పంజాబ్ ప్రతినిధులు తెలియజేశారు.

గడచిన బుధవారంనాడు లాటీదెబ్బలకు గురి అయిన శ్రీ రాంపారా వల్లభాగాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

## ట్రిబ్యునల్సుపై కోర్టుల అధికారం

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి సుబ్బారావు సమర్థన

హైదరాబాద్, జులై 19: సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘాన్ని సందర్శించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం స్వాగతము చెప్పారు శ్రీ సుబ్బారావు న్యాయవాదుల సభలో మాట్లాడారు.

"రాజ్యాంగ సూత్రము 32, 136 క్రింద సుప్రీంకోర్టు, 226 క్రింద హైకోర్టుల జూరిస్ డిక్షన్ విధి ఉద్యోగులు, ట్రిబ్యునళ్ల చర్యలను అదుపులో వుంచుటకుగాను రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశించి వుంటారని" శ్రీ సుబ్బారావు అన్నారు.

శ్రీయోగ రాజ్యంలో వేలకొద్దిమంది ఉద్యోగులు వుంటారని వారు పొరపాట్లకు దెబ్బతగిలే వుత్తర్వులు చేసే అవకాశము వుందని. వారు చేసే తప్పుడు ఉత్తర్వులను అదుపుచేసే అవకాశము మంత్రులకు వుంటుకనేవన్నని శ్రీ సుబ్బారావు చెప్పారు. నైజ చూపేరు వున్నారంటే వారు జాగ్రత్తగా ఆలోచించి వ్యాయమైన వుత్తర్వులు చేయగలరని అన్నారు.

కేసు లన్నింటినీ అందరు కూర్చొని విచారించే ఆచారం అమెరికా సుప్రీంకోర్టులో వుందనీ, ఆ పద్ధతి కనీసము ముఖ్యమైన కేసులలోనైనా ఇక్కడ అనుసరణీయమని శ్రీ సుబ్బారావు చెప్పారు.

ఉపాధ్యక్షుడు శ్రీ వై. జి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

## రుణాలు కేటాయింపుపై సంజాయిషీ నోటీసు

### కార్పొరేషన్ సమాధానం

హైదరాబాద్, జులై 20: మునిసిపల్ కార్పొరేషన్, మేయరు శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతను నిన్న జరిగిన అత్యవసర సమావేశంలో వియోగకర్మాలవారి నిధుల వినియోగము గూర్చి (ప్రభుత్వము మే 22 న అడిగిన సంజాయిషీకి సమాధానమును ఆమోదించారు.

కాంగ్రెస్‌పార్టీ తాత్కాలికనాయకుడు శ్రీ ఎస్. యుం. జీలానీ ప్రతిపాదించిన సమాధానమును ప్రతిపాదించారు. మరో ఇద్దరు సభ్యులు శ్రీయుతులు దేవేంద్రపురిగోస్వామి, సుల్తాన్ సలాహుద్దీన్ ఆక్షేపణలు ప్రతిపాదించిన సమాధానములను కార్పొరేషన్ తోసివేసింది.

ఈసమయంలో మేయరు వెల్లడాయినందున డిప్యూటీ మేయరు అధ్యక్షతవహించి కార్యక్రమం నిర్వహించారు:

"నగరము అవసరాలన్నింటినీ దృష్టిలో వుంచుకొని విశాల హైద్రాబాద్ నిర్మాణమును మంజూరు చేస్తున్నప్పుడు. రెండు కార్పొరేషనులు ఏకముగాక పూర్వమువున్న నియోజకవర్గాల వారీగా నిధులను కేటాయించే పద్ధతి ఇప్పుడు నిరమించబడి, ఇప్పుడు పనులు మంజూరు నియోజకవర్గాల అవసరాలనుబట్టి జరుగుతోంది. ఈ నందర్భంలో (ప్రభుత్వంనుండి అందేరేటలోను కార్పొరేషన్ సంతోషముగా స్వీకరించగలదు; అందువలన ఈ విషయాన్ని గమనించి పరిలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైంది" అనే తీర్మానమును మెజారిటీతో అంగీకరించారు. (ప్రతిపక్షము వ్యతిరేకంగా ఓటుచేసింది.

## మంత్రివర్గ వ్యవహారంలో స్వేచ్ఛకు గుప్తా అభ్యర్థన

### యు. పి. లో తగాదాపై ఉన్నతస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, జులై 21: ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ ప్రతిష్ఠంభనను గూర్చి నిన్న ఇక్కడ కాంగ్రెసు నాయకుల ఉన్నతస్థాయి సమావేశం చర్చించింది.

అల్గురాయ్ శాస్త్రిచేత బలవంతంగా రాజీనామా యిప్పిస్తే ఆయనను బలపరచే యితర మంత్రులుకూడా రాజీనామా యిస్తారని తాను భావించడంలేదని, రాష్ట్రకాంగ్రెసు పార్టీలో మెజారిటీ బలముతో తానీ పరిస్థితిని సరిదిద్దుకొని నిర్వహించుకపోగలననే విశ్వాసము తమకున్నదనీ, గనుక మంత్రివర్గ (ప్రతిష్ఠంభన విషయంలో స్వేచ్ఛగా వ్యవహరించుటకు తమకు అనుమతి యివ్వవలసిందని ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా కేంద్ర నాయకులకు విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.

నిన్నటి సమావేశంలో శ్రీనెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి; శ్రీదేశాయ్, శ్రీ సి. బి. గుప్తాగార్లు పాల్గొన్నారు. నిన్న కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశము కాలేదు. కార్యనిర్వహణ సంఘం సభ్యులు వెళ్లిపోగానే పై ముగ్గురు నాయకులు సమావేశమై శ్రీ సి. బి. గుప్తాను పిలిచారు. ఈ ఉన్నతస్థాయి సమావేశం వివరాలను చెప్పడానికి కాంగ్రెసు నాయకులు నిరాకరించారు. సమావేశానంతరము శ్రీ గుప్తా తమ జనుపదలతో సంప్రతించారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథదాస్ (ప్రధాని నెహ్రూను, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు. ఆ తరువాత శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి (ప్రధాని నెహ్రూతో సంప్రతించారు.

శ్రీ గుప్తా అనుచరులు శ్రీ హరగోవిందసింగ్, శ్రీ ముజాఫర్‌హుస్సేన్, శ్రీ బనారసీదాస్‌గార్లు అఖిల భారతకాంగ్రెసు (ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షాతో సంప్రతించారు.

ఈ వ్యవహారం యిలా నడుస్తుండగాఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు (ప్రధాన కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్, శ్రీ తారకేశ్వర్‌పాండె (గుప్తా వ్యతిరేకవర్గంవారు)గార్లు నిన్నరాత్రి ఇక్కడినుండి లక్నోకు వెళ్లారు.

(ప్రత్యర్థివర్గమువారు మొన్న శ్రీనెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్, శ్రీ సంజీవయ్య, (మతి ఇందిరాగాంధిగార్లకు (ప్రత్యేకంగా లేఖలు వ్రాసి పంపినట్లు తెలుస్తున్నది.

## బందరు రోటరీకబ్ నూతన కార్యవర్గం

బందరు, జులై 20: స్థానికరోటరీక్లబ్‌కు నూతన కార్యవర్గంగా క్రిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి (అధ్యక్షుడు), వై. ఎస్. నారాయణ (ఉపాధ్యక్షుడు), ఆర్. వి. వరసింహారావు (కార్యదర్శి), తాడేపల్లి వెంకటరామయ్య (కోశాధికారి) జి. వి. సుబ్బయ్యశెట్టి (వ. శా.) టి. రాజీ, ఎం. గురుమూర్తి, వి, నరసింహారావు, డా॥ వి. సుబ్బారావు, సీ. రామస్వామి, ఎం. జగన్నాథరావు (డైరెక్టర్లు)

పాత కార్యవర్గం వారు కొత్త కార్యవర్గానికి మొన్న వార్షికఆర్పుగిచారు. ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ మద్దూని శేషాచలం అధ్యక్షత వహించారు, కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహారావు వార్షిక నివేదిక చదివారు. శ్రీయుతులు లింగిశెట్టి శ్రీధరం, జి. జగన్నాథం (ప్రసంగించారు.

శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తిని సభాధ్యక్షులు అధ్యక్ష చిహ్నంతో ఆలంకరించి సభా కార్యక్రమం నిర్వహించమని కోరారు. నూతన కార్యదర్శి శ్రీ రెడ్డి వింతల వెంకట నరసింహారావు వందన సమర్పణ చేశారు.

## తమలాపురంలో భూమి తనఖాబ్యాంకు ప్రారంభం

కడప, జులై 20: కడపజిల్లా కమలాపురంలో భూమి తనఖా బ్యాంకుకు శ్రీ నర్రెడ్డి శంభురెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. 9 మంది డైరెక్టర్లతో, తనఖాబ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ ఎల్. గోవిందరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ నాగిరెడ్డి పుల్లారెడ్డి, కార్యదర్శిగా శ్రీ హెచ్. వెంకటసుబ్బయ్య, కోశాధికారిగా శ్రీ సి. జీబుంరెడ్డి గార్లను ఎన్నుకొన్నారు. అనంతరము శ్రీ జి. హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎస్. శంభురెడ్డి మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాలద్వారా ఒక నూలు మిల్లును కడపజిల్లాలో ఏర్పాటు చేసుకునేందుకు ఒక అవకాశం ఇవ్వబడినదని, ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా, కమలాపురంలో నూలు మిల్లును స్థాపించాలని అన్నారు.

## కూరగాయల కమీషన్ ఏజెంట్లసంఘం కార్యవర్గం

విజయవాడ, జులై 16: విజయవాడ జనరల్ మార్కెట్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్సు అసోసియేషన్ వారు, ఈనెల 9 వ తేదీన శ్రీ ఎ. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశములో 1963-64 సంవత్సరానికి సంఘం నూతన కార్యవర్గానికి క్రిందివారిని ఎన్నుకున్నారు: శ్రీయుతులు ఎ. సూర్యనారాయణ (అధ్యక్షుడు), జనాబ్ అబ్దుల్‌రసూల్ (ఉపాధ్యక్షుడు), జనాబ్ అబ్దుల్ అజీజ్ (కార్యదర్శి), జాస్తి వేంకటేశ్వరరావు (స. కా.). నందే సోమేశ్వరావు (కోశాధికారి), చిత్తా వెంకటరత్నం, వడ్డాది సింహాచలం, జనాబ్ షేక్‌ఫరీద్, కోలా వేంకటేశ్వరరావు(సభ్యులు).

## పెనుమోలులో హత్య

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, జులై 18: ఇక్కడికి రు మైళ్లలోని పెనుమోలులో మొన్నరాత్రి గూడూరు మస్తాన్ అనే వ్యక్తిని ఎవరో పొడిచినట్లు తెలిసింది. మస్తాన్‌ను తెనాలి ఆస్పత్రిలో చేర్చుకున్నారు. మరణవాఙ్మూలము నమోదు చేసుకున్న తరువాత మస్తాన్ చనిపోయినట్లు తెలిసింది.

గుంటూరు తాలూకా పోలీసు ఇన్స్‌పెక్టరు శ్రీ వేంకటేశ్వరరావు, మంగళగిరి పట్టణ యిన్‌ఛార్జి సబ్—ఇన్స్‌పెక్టరు శ్రీ ఎస్. సుబ్బారావుగార్లు సిబ్బందితో పెనుమోలుకు వెళ్లి దర్యాప్తు జరుపుతున్నారు.

## పల్లెపాలెం అగ్నిబాధితులకు రెడ్‌క్రాస్ సహాయం

ముగండ, జులై 20: గతనెల కొత్తపేటతాలూకా పల్లెపాలెం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపడిన 100 కుటుంబాలకు గోదావరి సెంట్రల్‌డెల్టా రెడ్‌క్రాస్ బ్రాంచి (పిఠాపురం)వారు రు 700 లవిలువ చేసే బట్టలు, పున్నకాలు గత ఆదివారం మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి ద్వారా అందజేశారు. 101 మందికి చీరలు, 25 మంది పిల్లలకు పున్నకాలు, బట్టలు ఇచ్చారు. రెడ్‌క్రాస్ బ్రాంచి అధ్యక్షు

# బాధ్యతలకు తగిన వేతనపు స్కేళ్లు

## దక్షిణరైల్వే స్టేషన్ మాస్టర్ల మహాసభ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక) విజయవాడ, జూలై 20:

తనువిధులకు, గురుతర బాధ్యతలకు తగినట్టుగా స్టేషన్ మాస్టర్ల, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల జీతాల స్కేల్స్‌ను ఏర్పాటు చేయాలనీ, కనీసజీతపుస్కేలు రు 180-240 కు తక్కువగా ఉండరాదనీ దక్షిణరైల్వే స్టేషన్ మాస్టర్ల, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల మహాసభ నేడిక్కడ తీర్మానించింది.

నడచే రైళ్లసంఖ్యతో సమితంలేకుండా అన్నిస్టేషన్లలోని స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లకు రాత్రిమాట వచేను, వ్యాదుకు ప్రత్యేక భత్యం ఇవ్వాలనికూడా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ రెండు షరతులలోను శాశ్వత ఉద్యోగులకు సంబంధించి ఏర్పాటైనబడి భాగీలున్నా మే నేజింగు డ్యూటీలలో ఉన్న సిబ్బందితోనే పనిచేయిస్తున్నారనీ, ఈ పద్ధతికి స్వస్తి చెప్పి పర్మినెంట్ భాగీలన్నిటికి వెంటనే భర్తీ చేయాలనీ, శలవులను వాడుకునేందుకు వీలుగా రిలీవింగ్ ఉద్యోగులను ఎక్కువమందిని నియమించాలనీ మరో తీర్మానంలో అభ్యర్థించారు.

### పీటర్ ఆల్వారిస్ ప్రసంగం

స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లకు జీతాలు ఏర్పాటు విషయంలో తీరని అన్యాయం జరుగుతున్నదనీ, జీతాలు వారు విధ్యుక్తంచవలసిన బాధ్యతలతో పరితూగడం లేదని దక్షిణరైల్వే స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ల మహాసభను ప్రారంభిస్తూ అఖిలభారత రైల్వేసిబ్బందిపై ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారిస్ అన్నారు.

సభకు దక్షిణరైల్వే మజ్దూర్‌యూనియన్ సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఇంగుస్వామి అధ్యక్షత వహించారు.

అఖిలభారతసంఘం కార్యదర్శి శ్రీ కె.ఎస్.ఎస్. మూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ రైల్వే ఎ.ఎస్.ఎం. ఉద్యోగంలో చేరకుండా గుమస్తాగా చేరేవారికి మంచి భవిష్యత్తు ఉన్నదనీ, గుమస్తాలకు టి.టి ఇలకు బేసిక్‌జీతం రు 130 ఉండగా ఎంతో బాధ్యతను నిర్వర్తించవలసి ఉన్న ఎ. ఎస్. ఎం. కు బేసిక్‌జీతం రు 80 అన్నారు. మొదటి వేతనసిద్ధాంతాన్ని సంఘం యీ తరగతిని పూర్తిగా విస్మరించినదన్నారు.

రైళ్లను భద్రతగా నడపడంలో స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లు ఎంతో ప్రముఖపాత్రను వహిస్తున్నారనీ, ఇంతవరకు వీరినిగురించి అలక్ష్యంచేసినా, వీరియిబ్బందులను గురించి రైల్వేబోర్డువారు అఖిలభారత రైల్వే సిబ్బందిపై ఫెడరేషన్‌తో ఈనెల 23న సంప్రదింపులు జరుపబోతున్నారనీ శ్రీ ఆల్వారిస్ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "గార్డులు, గుమస్తాలు, మన్నగురారికి సంబంధించి జీతాల స్కేళ్లు, రన్నింగ్ అలవెన్సు, గ్రేడ్స్ పున ర్విభజనకు బోర్డు అంగీకరించింది. ఎస్ ఎం, ఎ. ఎస్. ఎం.ల విషయం వేతనసంఘం పరిశీలించకపోవడం ఆశ్చర్యకరంగానేఉంది. రైల్వేలోని ఇతర తరగతుల ఉద్యోగులకన్నా మీరు చాలా తక్కువస్థితిలోఉన్నారు. రైల్వేబోర్డుకు ప్రజలకు మీరు సమబంధ ఉద్యోగులుగా వ్యవహరిస్తున్నారు. మీ బాధ్యతలు హెచ్చు. కాని జీతాలు బాధ్యతలకు తగినట్లులేవు"

వేతనసంఘం, అవార్డుల అమలుపైబోర్డు జాప్యాన్ని నిశితంగా విమర్శిస్తూ ఇలాఅన్నారు. "మొదటి వేతనసంఘం సిఫారుసులవల్ల నీర్రుడిన కొన్ని బృందాలను యిప్పటికీ-1963 సంవత్సరాలతర్వాతకూడ తీరుస్తూనే ఉన్నారు. తర్వాత 1952లో శంకర్‌షరణే ట్రిబ్యునల్‌ను బోర్డు నియమించింది. ఈతరువాత 1959లో వివేదిక సమర్పించారు. వాటిని అమలుచేయమని ఆడిగితే, రెండవవేతనసంఘం నిర్ణయాలుసున్నా యికదా అని బోర్డువారు అన్నారు. అనేక పొరుకులువెళుతూ ఆలా అవార్డును అమలుచేయలేదు దీనిని 1956నుంచీ అమలుచేయమని కోరుతున్నాం. ఇంతకాలం దీనినిఅలాగూహించిట్టి ఉంచడం భావ్యమా? కొన్నిశాఖలలో గుమాస్తా ఉద్యోగాలలో 65% వరకు ప్రమోషన్ అవకాశం ఉండగా ఎ. ఎస్. ఎం. లలో 25% ప్రమోషన్‌కు వీలుకల్పించడం అన్యాయం."

తరువాత ఉద్యోగులంతా మజ్దూర్ యూనియన్‌లో చేరి దానిని కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తిచేశారు.

అధ్యక్షుడు శ్రీ అంగుస్వామి మాట్లాడుతూ, ఇండియన్ రైల్వే ఫెడరేషన్‌కు అఖిలభారత రైల్వే ఫెడరేషన్‌కు గల తేడాలను వివరించి, తమసంఘం సాధించిన ఫలితాలను వెలియజేశారు.

జోనల్ కార్యదర్శి శ్రీ పి. గోవిందప్పిలన్ రైళ్లను నడపడంలో సిబ్బందినాను సమన్వయం డంలోని పొరపాట్లను వివరిస్తూ, ఇప్పటి సిబ్బందినుబట్టి అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు వ్యవహరిస్తే అనేక ఒక్కరైలు లయినా కదలదన్నారు. ప్రతి ఆరువేలకూ స్టేంటేబిల్సు మార్చడాన్నికూడా ఆయన విమర్శించారు. ఎంక్వయిరీ ఆఫీసులోని మహిళా గుమాస్తాకుసైతం రు 150 జీతం, వివరీత మయిన బాధ్యతను నిర్వహించవలసిన ఎ.ఎస్. ఎం. కు రు 80 ఇవ్వడం ఎంతమాత్రం సబబుకాదన్నారు.

మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్‌కూడ మాట్లాడారు.

# ఆయుధాల ఉత్పత్తిసమస్య

## జాతీయ రక్షణమండలి చర్చ

న్యూఢిల్లీ, జూలై 20 జాతీయ రక్షణ మండలి నేడిచట ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన 8 వ సారి సమావేశమయ్యింది. ఆయుధాలు, పరికరాల ఉత్పత్తి సమస్యను చర్చించినట్టు తెలుస్తున్నది.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ సేనా నియామకాలు, శిక్షణ, పరికరాలకు సంబంధించిన పరిస్థితి సమీక్షించారు. తర్వాత చర్చ జరిగింది. ప్రధాని సంఘం క్రిందటిసారి సమావేశమైన వాటినుండి ఇప్పటివరకు పరిస్థితి ఏ విధంగా ఉన్నదో కొద్దిసేపు పరిశీలించారు.

అగ్రస్థానాలలో పనిచేస్తున్న వారి కుటుంబాలకు, వివాహితులైన సైనికోద్యోగులకు తగు వసతి సౌకర్యాలను కల్పించటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని శ్రీ చవాన్ తెల్పారు. ఆవాస్తవ సంస్థేమ కార్యకలాపాలను గురించికూడా ప్రస్తావించారు. ఇటీవల అగ్రస్థానాలకు తగ్గట్టు, తదితర కళాకారులు వెళ్ళి వచ్చిన సంగతిని వారు ముచ్చటించారు.

మండలి సమావేశాలలో సభ్యులు మాత్రమే గాక ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కేరళ, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్ ముఖ్యమంత్రులుకూడా పాల్గొన్నారు.

ఈసారి పెన్షనుబరు 13 వ నేడిన సమావేశం కావటానికి మండలి నిశ్చయించుకున్నది.

# వ్యవసాయ కూలీల పునరావాస పథకాలు

## —భారత ప్రభుత్వామోదం

న్యూఢిల్లీ జూలై 20: భూములు లేని సుమారు 88,000 మంది వ్యవసాయకూలీల కుటుంబాలకు స్థిరనివాసం కల్పించే పథకాలను భారతప్రభుత్వం ఆమోదించి 12 రాష్ట్రాలలో 7 లక్షల ఎకరాల పైచిలుకు భూమిలో వారికి స్థిరనివాసం కల్పిస్తారు.

కేంద్రం ఆధ్వర్యం వహించే ఒక పథకం క్రింద రాష్ట్రప్రభుత్వాలు ఈ పథకాలను రూపొందించాయి. కేంద్రం ఈ పథకానికి తృతీయ ప్రణాళికలో రు 7 కోట్లను కేటాయించింది. రాష్ట్రపథకాలలో చాలా వాటిని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే నిర్వహించనున్నారు.

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం రెండువిధాలుగా సహాయం చేస్తుంది. భూములను స్వాధీనం చేసుకోవటానికయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎకరానికి రు 150 ల గరిష్ట పరిమితికిలోబడి సరి సమానంగా భరిస్తాయి; వ్యవసాయ కూలీలకు వాటిపై స్థిరనివాసం కల్పించటానికయ్యే వ్యయంలో కుటుంబానికి రు 500 గరిష్ట పరిమితివరకు కేంద్రం భరిస్తుంది. ఇందులో 3/4 వంతును నిధిరూపంలోను మిగతా వంతును ఋణంగాను కేంద్రం యిస్తుంది.

బంజరు భూములపై వ్యవసాయకూలీలకు స్థిరనివాసం కల్పించే మరొకపథకానికి కూడా కేంద్రప్రభుత్వం సాయపడుతుంది. రాష్ట్రప్రభుత్వాలయ్యేఖర్చులో కేంద్రం జిల్లాకు రు 23,000 ల గరిష్ట పరిమితివరకు భరిస్తుంది. ఈపథకానికి తృతీయప్రణాళికలో కేటాయించిన మొత్తం రు 69 లక్షలు.

1958-59 సర్వే ప్రకారం దేశంలోని బంజరు భూములు 690 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు అంచనా వేయబడింది.

కేంద్ర ఆధ్వర్యంలోని పథకాలతో పాటు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయ కూలీల పునరావాసానికి రు 3.67 కోట్లను కేటాయించాయి. ఈ రాష్ట్రాలలో ఇంతవరకు 17.646 కుటుంబాలకు స్థిరనివాసం కల్పించబడినట్టు కేంద్ర వ్యవసాయమంత్రిత్వ శాఖకు సమాచారం చేరింది. ప్రణాళికలోని పథకాలక్రింద రాష్ట్రప్రభుత్వాలు మరో 2,73,853 కుటుంబాలకు నివాసం కల్పించాయి.

భూముల కేటాయింపులో హరిజనులు తదితర వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది. ఇతర జీవనోపాధి మార్గాలు లేని వృత్తిని చేపట్టగల స్థితిలో ఉన్నవారికి మాత్రమే భూములను యిస్తారు.

## ఐరోపా ఉమ్మడివిపణిలో 18 ఆఫ్రికారాజ్యాల చేరిక

యౌండ్, జూలై 22: ఫ్రెంచిభాషా మాట్లాడే 18 ఆఫ్రికన్ రాజ్యాలను యూరోపియన్ ఉమ్మడి విపణిలో చేరుకునే ఒక ఒప్పందపత్రం యిక్కడ సంతకాలైంది.

ఐరోపా, ఆఫ్రికా సంబంధాలలో యీ ఒప్పందపత్రం ఒకప్రధాన మైనదని ఆఫ్రికా అమలగానే ఆర్థిక సహకారసంస్థ కార్యదర్శి శ్రీ జాల్స్ రజాఫింబహినీ పేర్కొన్నారు.

# పాక్ సభ్యునిపై చర్య

## ఉపసభాపతి హక్కులపై ప్రతిపక్ష సభ్యుని సవాలు

రావల్పిండి, జూలై 20: ఏసభ్యుడైనా అసభ్యంగా ప్రవర్తిస్తే అతనిని సభనుండి వెళ్ళగొట్టే అధికారం అధ్యక్షస్థానంలో వ్యవహరిస్తున్నవారికి లేదని నేడు పాకిస్థాన్ జాతీయ శాసనసభలో సభ్యులు ఉపసభాపతిని సవాలుచేశారు.

రాజ్యాంగంలో అటువంటి సూత్రమేదీ లేకపోయినప్పటికీ అసభ్యంగా ప్రవర్తించే సభ్యులపై క్రమశిక్షణచర్య తీసుకునే అధికారం అధ్యక్షస్థానం అలంకరించినవారికి సదా ఉంటుందని ఉపసభాపతి శ్రీ మహ్మద్ అఫ్జల్ ఛీమా తెల్పారు.

ప్రారంభంలో వారు శ్రీ సయ్యద్‌జమాన్ (ప్రతిపక్ష సభ్యుడు-తూర్పు పాకిస్థాన్)ను సభనుండి నిష్క్రమించవలసిందిగా ఆదేశించారు. శాసనసభా భవనంలో మంచినీటి కొఱతను గురించి శ్రీ సయ్యద్ జమాన్ మాట్లాడబోగా ఉపసభాపతి తామాపివేయాన్ని గురించామని తెల్పుతూ సభ్యుని కూర్చోవలసిందిగా కోరారు. కాని వారు వినలేదు. తమ వంగాన్ని కొనసాగిస్తూనే వున్నారు. ఉపసభాపతి మూడుసార్లు వారిని హెచ్చరించిన మీదట వారు సభనుండి నిష్క్రమించారు.

శ్రీ సయ్యద్ అబ్దుల్ మన్నాన్ (ప్రతిపక్ష సభ్యుడు-తూర్పు పాకిస్థాన్) రాజ్యాంగంలో ఇట్టి అధికారమేదీ యివ్వబడనందున అధ్యక్షస్థానంలో వ్యవహరించేవా రిట్టిచర్య తీసుకోవటం సబబుకాదన్నారు.

దానిపై ఉపసభాపతి అట్టి అధికారం అధ్యక్షస్థానంలో ఉన్నవారి అధ్యక్షుని అధికారం ఎప్పుడూ ఉంటుందని తెల్పారు.

# దొంగ వ్యాపారులపై దేశరక్షణ నిబంధనలక్రింద కఠిన చర్యలు

## రాష్ట్రాలకు ఆదేశం: ఆహార ధాన్యాల ధరల తగ్గింపుకై కేంద్రం పూనిక

న్యూఢిల్లీ, జూలై 20:

ఆహారధాన్యాల ధరలు పెరుగుదలను అరికట్టి, సంఘవిద్రోహులచే బ్లాక్‌మార్కెట్, తదితర అక్రమచర్యలను నిరోధించే నిమిత్తము భారతప్రభుత్వము నేరముచేసే వర్తకులపై తీవ్ర చర్యలు తీసుకోవాలని, అవసరమైతే దేశరక్షణ నిబంధనలను వినియోగించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరినట్లు తెలుస్తోంది.

ఆహారపరిస్థితిని తుదటపరచేందుకుగాను ప్రభుత్వము చౌకధర దుకాణాలపై తనిఖీనికూడా

కట్టుదిట్టం చేశారు.

కొన్ని రాష్ట్రాలలో ఆహారధాన్యాల ధరలు అవసరముగా పెరిగినందుకు, కొన్నిచోట్ల పంచదార మామూలు దుకాణాలనుండి, బివామీ పంపిణీ మార్గాలకు మారినందుకు ప్రభుత్వవర్గాలు ఆందోళన వ్యక్తము చేస్తున్నాయి. ఆహారపల్లలు, సరుకురాక, విడుదలనుబట్టి ఈ పెరుగుదల పూర్తిగా అవసరమని కూడా వారు అభిప్రాయ పడుతున్నారు.

మామూలు వర్తకులుగాని వారిద్వారా ఆహారధాన్యాల, పంచదార విక్రయాలను, టోకు వర్తకులు, చిల్లర వర్తకులు నిర్ణయించిన పరిమితులకు మించి సమాలును, దొంగలెక్కలు, సమావారము ఇవ్వడమును చౌకదుకాణాలచే భారత ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు మించి సమాలును నిషేధిస్తూ భారతరక్షణ నిబంధనలక్రింద వుత్తర్వులు జారీ చేయవలసిందిగా కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వము రాష్ట్రప్రభుత్వాలకు సూచించిట్లు తెలుస్తోంది. చిల్లర వర్తకులతోనూ వర్తకులందరినీ తాము విక్రయించే సరుకుల ధరలను ప్రదర్శించాలని కోరుతూ వుత్తర్వులు జారీ చేయవచ్చును. రాష్ట్రప్రభుత్వాలకు తెలిసిన ఇతర ఆదేశాలకు కూడా అవసరమైన వుత్తర్వులు జారీ చేయవచ్చును.

టోకువర్తకులకు, చిల్లరవర్తకులకు లాభాల పరిమితిని నిర్ణయించి దుకాణదారులు సరుకులు నిల్వచేయడము ధరలను నిర్ణయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కోరారు. టోకువర్తకులకు నగదు విక్రయాలపై 1½%, కాతాపై విక్రయాలకు 2% లాభాల పరిమితి నిర్ణయిస్తారు. తెలంగాణలో టోకువర్తకుడుగాని, చిల్లర వర్తకుడుగాని అధికముగా సమాలుచేసి లాభము పొందినట్లు తేలితే వారిపై దేశరక్షణ నిబంధనల క్రింద చర్యతీసుకుంటారు.

ఈ వుత్తర్వులు కట్టుదిట్టముగా అమలు జరుగుటకు తగినంతమంది సిబ్బందిని, తనిఖీ వర్తకులను నిర్ణయించే రాష్ట్రప్రభుత్వాలను కోరారు. టోకువర్తకులపై నిర్ణయించే సిబ్బందివారు సమర్పించే వివేదికలతో పరిశీలిస్తూ వుంటారు.

బ్లాక్‌మార్కెటు, తదితర నేరాలను క్రమంగా పరిష్కరించుటకు వీలుగా అవసరమైన అధికారాలను జిల్లా మాజిస్ట్రేట్లకు ఇతర అధికారులకు దత్తము చేయవలసిందిగా కూడా రాష్ట్రప్రభుత్వాలకు సూచించబడింది.

## ఇటలీ కారుప్రమాదంలో భారత బాలుని మరణం

రోమ్, జూలై 19: నాల్గు సంవత్సరాల భారతీయ బాలుడు ఇక్కడజరిగిన మోటార్ కోచ్ ప్రమాదంలో మరణించాడు. అతని తండ్రికి దెబ్బలు తగిలాయి. తల్లికి మూర్ఛపోయింది. వీరు ప్రయాణం చేస్తున్న మోటారుకోచ్ ఒకలారీతో గుద్దుకొనడం వల్ల దక్షిణరోమ్‌లో లాతినా అనేచోట గత రాత్రి ఈ ప్రమాదం జరిగింది.

ఇందులో ప్రయాణం చేస్తున్న భారతీయుని పేరు ఈశ్వర్‌పూరి. వారు జాబు ప్రభుత్వంలో ఉద్యోగి. అమెరికాలో లూథరన్ విశ్వ విద్యాలయంలో శిక్షణపొంది దేశానికి తిరిగి వస్తూ భార్యా బిడ్డలతో ఇక్కడ ఆగారు. అప్పుడు దురదృష్టవశాత్తు ఈ సంఘటన జరిగింది'

# 'అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై కనుచూపుమేరలో ఒప్పందం'

## క్రుశ్చేవ్ విశ్వాసం: త్రిపక్ష ప్రతినిధి వర్గాల సంయుక్తప్రకటన

మాస్కో, జులై 20:

అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఒడంబడిక కుదురుతుందనే ఆశిస్తున్నానని, శ్రీ క్రుశ్చేవ్ నేడు క్రెమ్లిన్ వద్ద ఒకవిందులో మాట్లాడుతూ వ్యక్తం చేశారు.

ఈ విందులో ఒక దౌత్యోద్యోగి అడిగిన ప్రశ్నకు సోవియట్ వాయకుడు సైనమాధానం యిచ్చిఉన్నట్లు దౌత్యవర్గాలవారు పేర్కొన్నారు.

ఈ ఒడంబడిక నిమిత్తం అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్లమధ్య జరుగుతున్న చర్చలు చక్కగా నడుస్తున్నాయనీ, యింతవరకు ఏవిధమైన అవాంతరాలు ఏర్పడలేదనీ అవి యిదే పద్ధతిగా కొనసాగే పక్షంలో ఒడంబడిక కనుచూపుమేరలోకి వచ్చినట్లేనని సోవియట్ ప్రధాని యింకో సందర్భాలలో వెల్లడించినట్లు మరో దౌత్యవర్గంవారు తెలియజేశారు.

సోవియట్ యూనియన్ పర్యటనకు వచ్చిన హంగరీ ప్రధాని జానోస్‌కాదర్ గౌరవార్థం సోవియట్ ప్రభుత్వం, ఏర్పాటుచేసిన విందులో శ్రీ క్రుశ్చేవ్, దౌత్య ప్రతినిధులతో ఎంతో ఉల్లాసంగా మాట్లాడారు.

క్రెమ్లిన్ భవనంలోని వర్తులాకారపు గదిలో శ్రీ కాదర్, దౌత్యప్రతినిధు లందరికీ శుభాకాంక్షలు తెలిపినమీదట, శ్రీ క్రుశ్చేవ్, ఆయనను, అణ్వాస్త్రపాటవ పరీక్షల నిషేధపు చర్చలలో పాల్గొంటున్న అమెరికన్ ప్రతినిధి వర్గ వాయకుడు శ్రీ అవెరెల్ హారిమన్‌ను వెంటబెట్టుకొని ప్రముఖ అతిథులకు ఉద్దేశించబడిన స్థానానికి తీసుకొని వెళ్లారు.

ఈ చర్చల్లో పాల్గొంటున్న అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధివర్గాల వాయకులు శ్రీ హారిమన్, లార్డ్ హైయిల్‌షామ్‌లు, తమ సమావేశం అనుకూల వాతావరణంలోనే కొనసాగుతున్నట్లు తెలిపారు.

ఈ చర్చలకు సోవియట్ ప్రతినిధివర్గ వాయకుడుగా హాజరవుతున్న సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో గూడా యిదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

వాతావరణంలోను, బహిరంతరిక్షంలోను జరిగే పరీక్షలకు సంబంధించిన అణ్వాస్త్ర పాటవ పరీక్షాన్నిషేధపు ఒడంబడిక ముసాయిదా వొకదానిని గురించి యీ ప్రాచ్య పాశ్చాత్య ప్రతినిధులు నేడు చర్చలుజరిపినట్లు యిక్కడ జారీచేయబడిన సంయుక్త ప్రకటన వెల్లడిచేసింది.

మూడుదేశాలకు సంబంధించిన యితర విషయాలపై గూడా సంప్రతింపులు జరిగాయని యీ ప్రకటన పేర్కొన్నది.

నేటి సమావేశం 1 గంట 45 నిముషాల సేపు నడిచింది.

న్యూఢిల్లీ, జులై 20: విదేశాంగశాఖ సహమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ఈ నెలలో మరిలా వెళ్లదలచుకున్న కార్యక్రమాన్ని అవు చేసుకున్నారు.

## భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలు

### పరిమిత ఒప్పందం తర్వాత చర్చకువచ్చే అవకాశం

మాస్కో, జులై 20: అణ్వాస్త్ర పరీక్షలనుగూర్చి ఇక్కడి-మంతనాలలో పరిమిత ఒప్పందం కుదిరిన అనంతరం భూగర్భ పరీక్షలను గూర్చిన ఒప్పందంపై రష్యా, అమెరికా, బ్రిటన్‌లమధ్య మంతనాలు ప్రారంభం కాగలవని ఇక్కడి పరిశీలకులు అనుకుంటున్నారు.

నిన్నటివరకు మాస్కోలో ఈ అణ్వాస్త్ర పరీక్షల వ్యవహారంపై జరిగిన మంతనాలమూలంగా ఇందులో గూడు రాష్ట్రాలు పాక్షిక ఒప్పందం ముసాయిదా రచనకు సంసిద్ధమౌతున్న పరిస్థితి ఏర్పడినట్లు తెలియవస్తున్నది. ఈ ఒప్పందంలో భూగర్భ పరీక్షలను గూర్చిన ఏర్పాట్లు వుండవు.

ఉభయవర్గాలమధ్య అభిప్రాయభేదాలను పరిష్కరించి, ఏకాభిప్రాయం కుదిరిన అంశాలతోనే ఈ ఒప్పందం రచించబడుతున్నట్లు తెలుస్తున్నది,

వార్సా-నాటో మండలాలమధ్య నిర్యుద్ధ సంధినిగూర్చిన ప్రతిపత్తి ఇక్కడ ఇంతవరకు రాలేదు. ఈ విషయాన్నిగూర్చి ఈ మూడు రాజ్యాలు వేరే చర్చించగలవని అభిజ్ఞులు భావిస్తున్నారు.

నిన్న రాత్రి ఈ మంతనాలనుగూర్చి వెలువడిన అధికార ప్రకటన, ఈ మంతనాలు కొనసాగుతున్నట్లు ఉభయవర్గాలకు ఆసక్తివున్న ఇతర సమస్యలపైగూడా చర్చ సాగినట్లు వివరించబడింది.

## 200 మంది కమ్యూనిస్టు గోరిల్లాలు హతం

సైగాన్, జులై 20:—సైగాన్‌కు నైఋతి దిశగా సుమారు 30 మైళ్ల దూరంలో చెలరేగిన భీషణ పోరాటంలో 200 మంది కమ్యూనిస్టు గొరిల్లాలు నిహతులైనారని అమెరికన్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పిన దానినిబట్టి తెలుస్తున్నది.

## సమిష్టివిపణిపై బాన్‌లో ఆర్. కే. నెహ్రూ చర్చ

బాన్, జూలై 20: అంతర్జాతీయ పరిస్థితిగురించి, శాంతిరక్షణ గురించి ప్రభుత్వంతోను, పార్టీ నాయకులతోను చర్చించడమే తన ఐరోపా పర్యటన లక్ష్యమని భారత ప్రభుత్వంలో విదేశవ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కే. నెహ్రూ గతరాత్రి ఇక్కడ ఒకగోష్ఠిలో పేర్కొన్నారు.

పశ్చిమ జర్మనీనుంచి బయలుదేరి వెళ్లేముందు విలేకరులతో ఆయన గోష్ఠి జరుపుతూ సమిష్టివిపణిగురించి, ఇతర దేశాలతో దాని సంబంధాలుగురించి తానెక్కువగా సంభాషించానన్నారు.

కొన్ని ఆఫ్రికారాజ్యాలు, ఐరోపా ఆర్థిక వ్యవస్థతో చేసుకొన్న ఏర్పాట్లు భారతకు అనుకరణీయంకాదని విశదపరిచారుకూడా.

చైనా-పాకిస్థాన్ కొత్త సంబంధాలు గురించి ప్రస్తావించి, పాశ్చాత్య రాజ్యకూటంలోని దేశం కమ్యూనిస్టులతో చేతులుకలిపిందన్నారు.

శ్రీ ఆర్. కే. నెహ్రూ బెల్జియం, ఫ్రాన్స్, బుడాపెస్ట్, మాస్కోలుకూడా సందర్శిస్తారు.

హెడన్‌సా
Hardware
మూలవ్యాధుల నుండి
త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది
హెడన్‌సాలో పుర్రుజ్ఞానము లోగొట్టి మందులేని రోవు—బట్టంత మరకతాడు.
DZ-1285 TG

# చక్కెరటోకు వర్తకంపై నిర్బంధాల విధింపు

## సంఘ విద్రోహ చర్యల నివారణకు భారత ప్రభుత్వం కంట్రోలు ఉత్తర్వు జారీ

న్యూఢిల్లీ, జులై 20:

భారతప్రభుత్వంవారు నేడు పంచదారవిక్రయంలో సంఘ విద్రోహచర్యలను అరికట్టే ఉద్దేశ్యముతో పంచదార కంట్రోలు ఉత్తర్వును జారీచేశారు.

ఈ ఉత్తర్వుద్వారా పంచదారవ్యాపారంలో టోకు వర్తకులపై కొన్ని కట్టుబాట్లు, బాధ్యతలు ఏర్పడుతున్నాయి.

(1) లైసెన్సులేని పంచదార టోకు వర్తకు లెవ్వరు పంచదారను మరొకలైసెన్సు వున్న టోకు వర్తకునకు అమ్మకూడదు

(2) పంచదార కేటాయించబడిన లైసెన్సువున్న టోకువర్తకుడు పంచదారను తనవద్ద రిజిస్టరయిన, లేదా ప్రభుత్వము, జిల్లా అధికారులు నిర్ణయించిన చిల్లరవర్తకులకు మాత్రమే నిర్ణీత టోకుధరకు మించకుండా విక్రయించాలి.

(3 లైసెన్సువున్న ప్రతి టోకు వర్తకుడు కోరిన వివరాలతోసహా తనవద్ద రిజిస్టరు అయిన చిల్లరవర్తకుల రిజిస్టరును, తనకు అందిన సప్లయిరుకు ధరలు, తేదీలతో సరియైన రికార్డులను వుంచాలి.

(4) తనవద్దవున్న పంచదార నిల్వల ధరను రకాలవారీగా లైసెన్సువున్న ప్రతి టోకువర్తకుడు ప్రముఖంగా ప్రదర్శించాలి అని ఆ వుత్తర్వులోవుంది.

ఈ షరతులను వుల్లంఘించిన వారిపై తీవ్రచర్య తీసుకోబడుతుందని ఆహార వ్యవసాయ మంత్రిత్వము తాలూకు పంచదార, వనస్పతి విభాగపు సంతకాలతో ప్రకటన తెలుపుతోంది. ఈ నిబంధనను ఖచ్చితముగా పాటించవలసిందిగా టోకు వర్తకులను హెచ్చరించారు.

చిల్లరవర్తకుల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా మాజిస్ట్రేట్లకు వున్నట్లుకూడా ప్రతికా ప్రకటనలో తెలియజేశారు. ఇల్లాంటి ఉత్తర్వులను ఉల్లంఘించే చిల్లరవర్తకులపై భారత్ రక్షణ చట్టముక్రింద చర్యకు సంబంధించిన ఆదేశాలను వేరే జారీచేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వం - ప్రాజెక్టు డిపార్టుమెంటు
శ్రీశైలం ప్రాజెక్టు
టెండరు నోటీసు నెంబరు 4/63-64

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలుచేసిన టెండర్లు, శ్రీశైలం ప్రాజెక్టు సూపరింటెండింగు ఇంజనీరువారిచే శ్రీశైలంలో వారి ఆఫీసునందు 12-10-63 తేది సాయంకాలము నాల్గుగంటలవరకు పుచ్చుకొనబడును.

* Please see seperate sheet.

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీరువారికి శ్రీశైలంలో వారి ఆఫీసునకు పంపుకొనవలెను. టెండరు ఫారముల ఖరీదు పైనుదహరించిన విధముగా మార్కాపురం సబ్ ట్రెజరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీశైలం కన్స్ట్రక్షన్ డివిజన్ నెంబరు II వారిపేర "P. W. III other remittances" కొఱకు చెల్లించి, సదరు చలాను దరఖాస్తుతో పంపవలెను. టెండరు ఫారములకు అప్లికేషనులు 30-9-63 తేదిలోగా పంపుకొనవలెను. టెండరు ఫారములు పనిచేయు కాలములో 1-10-63 తేది తర్వాత సప్లయిచేయబడును.

అన్ని టెండర్లు కాని, కొన్ని టెండర్లు కాని తిరస్కరించే అధికారము సూపరింటెండింగు ఇంజనీరువారు కల్గియున్నారు.

(సం) వి. సూర్యనారాయణ
సూపరింటెండింగ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వం - ప్రాజెక్టు డిపార్టుమెంటు
శ్రీశైలం ప్రాజెక్టు
టెండరు నోటీసు నెంబరు 5/63-64

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలు చేసిన టెండర్లు, శ్రీశైలం ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలంలో వారి ఆఫీసునందు 30-9-63 తేది సాయంకాలము నాల్గు గంటల వరకు పుచ్చుకొనబడును.

* Please see seperate sheet.

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగు ఇంజనీరు వారి వర్సనల్ అసిస్టెంటుగారికి వారి శ్రీశైలం ఆఫీసుకు పంపుకొనవలెను. టెండరు ఫారముల ఖరీదు పైనుదహరించిన విధముగా మార్కాపురం సబ్ ట్రెజరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీశైలం కన్స్ట్రక్షన్ డివిజను నెంబరు II వారి పేర "P.W. III other remittances" కాతాకు చెల్లించి, సదరు చలాను దరఖాస్తుతో పంపుకొనవలెను. టెండరు ఫారములకు అప్లికేషనులు 18-9-63 తేదిలోగా పంపుకొనవలెను. టెండరు ఫారములు ఆఫీసు పని చేయు కాలములో 19-9-63 తేది తర్వాత సప్లయి చేయబడును.

అన్ని టెండర్లు కాని, కొన్ని టెండర్లు కాని తిరస్కరించే అధికారము సూపరింటెండింగు ఇంజనీరువారు కల్గియున్నారు.

(సం) వి. సూర్యనారాయణ
సూపరింటెండింగ్ ఇంజనీర్.

అనాసిన్
తలనొప్పులు • జలుబులు • జ్వరము
ఇన్‌ఫ్లూయంజా • వొళ్లునొప్పులకు
చాలా మంచిది
ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును
ANACIN
Registered User: GEOFFREY MANNERS & CO. LTD. ● 2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే
T. 31 TEL

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల సహాయ మంత్రిగా నియమించబడిన డా. కె.

# బాపట్ల మురుగు నీటి పథకాలు

## మంచినీటి పథకాలు

### మంత్రి ఆలపాటి అభయం: 2 ఏండు పన్నులు విధించబోమని ఆర్థికమంత్రి

బాపట్ల, జూలై 20 బాపట్ల మురుగు నీటి పారుదల పథకం అమలుకు కావలసిన సహాయం చేస్తానని, మంచినీటి పథకం అమలుకు తన చేతనైనదంతా చేస్తానని వర్కింగ్ పరిపాలనా శాఖ మాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పేర్కొన్నారు.

మరో రెండేళ్ళవరకు ప్రజలపై ఎట్టి పన్నులభారం మోపదలచలేదంటూ, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రెండేళు ఓపికపట్టవలసిందని అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కోరారు.

గత మంగళవారం స్థానిక పురపాలకోన్నత పాఠశాల ఆవరణలో తరగతి జరిగిన పౌరసన్మాన సందర్భంగా మాట్లాడుతూ మంత్రులిరువురు పై విధంగా చెప్పారు. ఎన్.సి.సి. విద్యార్థులు స్కౌట్ విద్యార్థులు మంత్రులకు గౌరవ వందనం సమర్పించారు కమీషనర్ శ్రీ సి. ఎన్. రాజశేఖరన్ స్వాగతంచెప్పి, పుష్పమాలలు వేశారు.

సభకు మునిసిపల్ చైర్మెను శ్రీ కాకుమాను భానారాయణ అధ్యక్షత వహించి మంత్రులు కిరువురికీ స్వాగతపత్రాలు చదివి సమర్పించారు. బాపట్ల మంచినీటి పథకానికి సదికోట్ల రూపాయల రుణముకు జేలత్రిమాసాన్నంనుండి యిప్పించవలసినదిగను రోడ్ల అభివృద్ధికొరకు గ్రాంటులను రుణములను పెంచుమనేయ వలసినదిగను, డయిసేజి స్కీమును అమలు జరుపవలసినదిగను, రైల్వే లెవల్ క్రాసింగు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించవలసినదిగను అందుకు మునిసిపాలిటీ 1/3 వంతు ఖర్చును భరించగలదని, బాపట్లలో అగ్నిమాపకశాఖ కేంద్ర మొకటిని స్థాపించవలసినదిగను సమావేశపత్రంలో పురపాలక సంఘంవారు మంత్రులనుకోరారు.

సన్మానమునకు సమాధానమిస్తూ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అగ్నిమాపకశాఖ కేంద్రాలు ప్రతిచోటా 7 లేక 8 చొప్పున మంజూరు చేస్తున్నామని బాపట్లకు అట్టి కేంద్రం రావడానికి రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చునని, ఈ ప్రాంతంలోని రోడ్ల పరిస్థితి చాల అధ్వాన్నంగా వుండటం తాము స్వయంగా చూశానని, అందుకొరకు ఈ సంవత్సరం పది లక్షల రూపాయలు అధికంగా మంజూరుచేసినా యింకా కేటాయించవలసిన అవసరం వున్నదని చెప్పారు. చైనా దురాక్రమణ అత్యవసరస్థితి ఎట్లున్నా దేశ ఆర్థికాభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలు చేసినా ఎంత గట్టిగా సహకారం చేసినా ఆపదలకు పరిష్కారపడటంలేదని అన్నారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తూ, మంచినీటి పథకం మూసివేసి పోలిటి నూటికి 40 వంతులు ఖర్చుభరిస్తే మిగతా 60 వంతులు రాష్ట్రప్రభుత్వం భరిస్తుందని శోభనమిచ్చారు. మంత్రులు మొదట్లో పెద్ద అధికారులు వస్తినప్పుడు పిఠువేసుకుండి నుస్సుంటగ్రేరా పలి చేసే విధానమును విస్తరిస్తూ ఎట్టపని ప్రతిసమావేశ మరుగుప్రదేశంలో జరిగేట్లు చూడవలసిన బాధ్యత మునిసిపల్ కౌన్సిలర్లు, చైర్మెనుదని, అలాకాక ఏ అధికారి లొచ్చినప్పటికీ యిలాచేస్తే సహించరానివని అన్నారు.

## రక్షణ నిబంధనలపై హైకోర్టు తీర్పు

### అప్పీలుకు అనుమతి: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అర్జీ

అలహాబాద్, జూలై 17 భారత రక్షణ చట్టంలోని 3 (2) వ సెక్షను. రక్షణ నిబంధనల తాలూకు 30 (1) (బి) నిబంధన చట్టబద్ధమైనదని పేర్కొంటూ, అలహాబాద్ హైకోర్టు జారీచేసిన ఉత్తరువుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోటానికి అనుమతించవలసినదిగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, అలహాబాద్ హైకోర్టులో నేడొక అర్జీ దాఖలు చేసింది.

న్యాయమూర్తులు జగదీశ్‌సహాయ్, మహేశ్ చంద్రలతో గూడిన హైకోర్టు డివిజన్‌బెంచి, జులై 11 న సబగురు కమ్యూనిస్టులను విడుదలచేస్తూ, భారత రక్షణ చట్టంలోని 3 (2) వ సెక్షను, రక్షణ నిబంధనల తాలూకు, 30 (1) (బి) నిబంధన, రాజ్యాంగంలోని 14, 22 వ అధికరణలకు విరుద్ధంగా ఉండి, రాజ్యాంగయొక్క 13 (2) వ అధికరణకు వ్యాఘాతంగా ఉన్నందువల్ల చట్టవిరుద్ధమని తీర్పుచెప్పింది.

ఈ పరిస్థితుల్లో భారత రక్షణ నిబంధనలలోని 30 (1) (బి) నిబంధనలోని లూ సలుగురినీ నిర్బంధించటం శాస్త్ర విరుద్ధమని కూడా కోర్టు పేర్కొన్నది. దీనికి అనుగుణంగా కోర్టు, శిక్షాస్మృతిలోని 491 వ సెక్షన్ కింద దిటువ్యూలు దాఖలుచేసిన దరఖాస్తును అనుమతించింది.

## నెహ్రూ ప్రభుత్వంలో విశ్వాసరాహిత్యం

### కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 14: భాండేశంకుంచి పరాయి రేడియో ప్రసారాలకు అవకాశం ఇవ్వటం, పరాయిదేశాలతో కలిసి పై మానిక నిర్యాసాలకు ఒప్పుకోవటం, పన్నులు, ధరల పెంచటం లో ప్రభుత్వ వ్యతిరేకవిధానాలు అనుసరించటం కారణంగా, నెహ్రూ ప్రభుత్వంలో విశ్వాసరాహిత్యం వెల్లడించటానికి కమ్యూనిస్టు పార్టీ ఉద్దేశించింది. లోక్‌సభలోని కమ్యూనిస్టువర్గం వర్షాకాల సమావేశంలో ఇదుకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నట్లు ఆ పార్టీ నేడు ప్రకటించింది.

మంత్రులిరువురూ తమకు జరిగిన ఘన సన్మానానికు కృతజ్ఞత వెలుబుచ్చారు. అనంతరం చైర్మెను శ్రీ కె. భానారాయణ ఆల్పాహార విందు ఇచ్చారు.

పంటలపై వాలి నాశనం చేయడానికి వస్తున్న ఎడారి మిడతల గుంపు.

# ఎడారి మిడతలు

## —రైతులకు పెద్ద బెడద

మిడతలు సాధారణంగా ఎడారి ప్రాంతంలో పుట్టలు పుట్టలుగా పెరుగుతవి. అంటేనే ఎడారి మిడతలు అన్న పదం వాడుకలోకి వచ్చింది. ఆఫ్రికా, పశ్చిమ తీరంనుంచి భారత్ వరకు అడవిమిడతలు స్వైర విహారం సాగిస్తుంటవి. ఈ మధ్య ప్రాంతంలోని మొరాక్, అల్జీరియా, ఇథియోపియా, కెన్యా, ఇరాక్, సర్వ్యా, పాకిస్తాన్, భారత్‌లు వ్యవసాయక దేశాలు. వీటికి మిడతలు బెడద నిస్తారం. అంత సారవంతంకాని ప్రాంతాలలో మిడతలవల్ల క్షుద్బాధవృద్ధి చెందడం, ప్రాణ నష్టం వంటి అరిష్టాలు సంభవించవచ్చు.

ఎడారి మిడతలు కొలది రోజులో వందల కొలది మైళ్లు ప్రయాణించగలవు. వంటలే వాటికి ఆహారం.

ఒక చతురపు కిలోమీటరు 'శలభ సైన్యం', రోజుకు 408 టన్నుల పంటను ధ్వంసం చెయ్య కలుగుతుంది. కొద్ది గంటలక్రితం ఏపుగా పెరిగివున్న పుష్టికరమైన మొక్కలను ఆకులు కరువైన కడలుగా అవి మార్చి వేయగలవు.

మిడతలలో రెండు రకాలున్నవి. వీటిలో కెల్లా మహా విధ్వంసకరమైనది ఎడారి మిడత.

ఈ జాతి మిడత త్వరగా వృద్ధి చెందుతుంది. ఆడ మిడత ఒకటి రెండు నెలల్లో ఒక్కొక్కటి 500 గుడ్లు పెట్టుతుంది. అయితే ఆడ, మొగ మిడుతలు మూడు నాలుగు నెలలు మించి బ్రతకవు. అయితే బోలెడంత సంతతి అప్పటికే మిగిలిపోతవి.

### "మిడతలదండ్ల దాడులు"

భారత దేశంలో మిడతల దండ్లు 'స్వైర విహారం. చెయ్యడమనేది సాధారణంగా ఏప్రిల్—అక్టోబర్‌ల మధ్య జరుగుతుంది.

అవి సగటున గంటకు దాదాపు 20.8 కిలోమీటర్ల వంతున ప్రయాణం సాగిస్తవి. రోజుకు సాధారణంగా 64 మొదలు 112 కిలోమీటర్ల వరకు వెడుతవి. అనగా నొకు మిడతల దండ్లు 3200 కిలోమీటర్లు, లేదా అంతకంటే హెచ్చు దూరం ప్రయాణగలవు.

దండుల ప్రయాణం మారుతూ ఉంటుంది.

1952లో ఒకసారి రాజస్థాన్‌లో 451.50 చతురపు కిలోమీటర్లు వైశాల్యం కల 'శలభ సైన్యం' కనబడ్డింది. ప్రపంచము "రికార్డు" 774 చతురపు కిలోమీటర్లని తెలుస్తున్నది.

సగటున ఒక చతురపు కిలోమీటర్ వైశాల్యంలో 830 లక్షల మిడతలు ఉంటవని అంచనా వేశారు. వాటి బరువు 408 టన్నులు ఉంటుంది.

భారత దేశంలో సాధారణంగా మూడు మొదలు ఎనిమిది సంవత్సరాల విరామంలో మిడతల విజృంభణ జరుగుతూ ఉంటుంది.

ఇందువల్ల 1926—31లో పంటలకు దాదాపు పదికోట్ల రూపాయల నష్టం 1940—46లో రెండుకోట్ల రూపాయల నష్టం, 1949—50లో 2.07 కోట్ల రూపాయల నష్టం సంభవించింది. అయితే మిడతల నిర్మూలన చర్యలు తీసుకొంటున్న మీదట నష్టం కొంత తగ్గింది. 1962లో 30 లక్షల రూపాయల మేరుక పంటలు చెడిపోయినట్లు అంచనా వేశారు.

### మిడతల నిర్మూలన

మిడతల నిర్మూలన, తరిమివేత ఇప్పుడు శాస్త్ర పద్ధతులలో సాగుతున్నవి. రాజస్థాన్, పంజాబ్, గుజరాత్‌లలో 2,05,785 చతురపు మైళ్ల ఎడారి ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం మిడతల నుంచి ప్రమాదంపై పరిశీలనలు జరిపి, ప్రమాద నివారణకు చర్యలు తీసుకొంటున్నది.

(పంటలు పాడుచేసే క్రిమి కీటకాలు దాదాపు 5,000 రకాలు ఉన్నవి. వాటన్నింటిలోకీ ఉపద్రవకరమైనది ఎడారి మిడత. దాదాపు 60 దేశాలలో, లేదా ప్రాంతాలలో మిడుతలదండ్లువల్ల పంటలు నష్టపడుతున్నవి. ఆసియా, ఆఫ్రికాలలో దాదాపు 302 లక్షల చతరపు కిలోమీటర్ల ప్రాంతం, 30 కోట్లకు పైగా ప్రజలు—అనగా ప్రపంచ జనాభాలో ఎనిమిదవ వంతు మిడత బెడదకు గురి అవుతున్నది. ఈ వ్యాసంలో ఎడారిమిడతలవల్ల ప్రమాదం, తన్నివారణకు మార్గాలు సమీక్షించబడినవి.)

రాజస్థాన్, గుజరాత్‌లలో 55 శలభ ప్రమాద 9 వరణ కేంద్రాలు వెలకొల్పారు. రాగల మిడతల గుంపులను ముందుగా తెలుసుకొనడానికి, శలభములు ఎచ్చట మిక్కుటముగా వృద్ధి చెందుతున్నవో తెలుసుకొనడానికి, ఆమీదట వాటి నిర్మూలనకు చర్యలు తీసుకొనడానికి ఈ కేంద్రాలు వినియోగపడుతున్నవి.

మిడతల దండ్ల ఉనికిని వెంటవెంటనే చెప్పేందుకై హెరుమూల ప్రాంతాలలో 39 వైర్‌లెస్ కేంద్రాలు వెలకొల్పారు.

భారత దేశంలో మొట్టమొదటిసారి 1950లో విమానాల ద్వారా శలభ ప్రమాద నిర్మూలన కృషి జరిగింది. ఇప్పుడు విమానాలద్వారా, భూమినుంచి కూడా శలభ సంహార కృషి జరుగుతున్నది. రసాయనిక పదార్థాలను గొట్టాలద్వారా, విమానాలనుంచి చిమ్మిస్తున్నారు.

అంతర్జాతీయ రంగంలో ప్రపంచ ఆహార సంస్థ ఆధ్వర్యాన మిడతల బెడద నివారణ చర్యలు తీసుకొంటున్నారు. శిక్షణ, పరిశోధనలు ముమ్మరగు కార్యక్రమాలు కూడా కొనసాగిస్తున్నారు. ప్రపంచ ఆహార సంస్థ కృషిలో భారత్‌కూడా తగుపాత్ర వహిస్తున్నది. సమితి ఆధ్వర్యాన జరుగుతున్న ప్రత్యేక కృషిలో కూడా పాల్గొంటున్నది.



పొలాలపై విడిది చేసిన మిడతల సమూహం.

# వాతావరణ సూచిక

'పుర' అరగంటలోగా వాతావరణం ఏ దే మార్పులకు లోనవుతుంది? ఎండ మండుగా కొస్తుందా? వర్షం కురుస్తుందా? లేక వాన మబ్బులు వర్షించకుండా కదలి వెళ్ళిపోతాయా?' అనే విషయాల్ని తరలో హోమ్‌బర్గ్ ప్రజలు చూపుమాత్రాన తెలుసుకోగల్గుతారు. ఇందుకుగాను, 'సెయింట్‌పాల్' శిఖరాగ్రాన్నున్న నౌకా వాతావరణ పరిశోధనాలయం తాలూకు గోపురంమీద 'స్కైరైటర్' నెలకొల్పబడింది. దీని వెలుగు సూచిక, వాతావరణంలో మరో అరగంటలో జరుగబోయే మార్పుల్ని ముందుగానే తెలియజేస్తుంది.

ఇదివరలో వాతావరణ సూచనలు ఎనుబది శాతం మాత్రమే వాతావరణంలో నిజంగా జరిగే మార్పుల్ని (చిత్రంగా సూచించగలే వి. పై పెచ్చు ఇవి ప్రత్యేకంగా ఒక నగరానికి గాని, నగర ప్రాంతానికిగాని స్పష్టంగా నిర్దేశించబడక, దేశం మొత్తానికే ఉదేశించబడి ఉండేవి. దీనికి కారణం వాతావరణంలో ఎప్పటికప్పుడు జరుగుతుండే మార్పుల్ని ముందుగా తెలుసుకునే అవకాశం ఇదివరలో అంతగా లేకపోవటమే. ఈమధ్య హోమ్‌బర్గ్‌లోని నౌకా వాతావరణ పరిశోధనాలయానికి చెందిన ప్రొఫెసర్ రోల్, వాతావరణంలో జరుగబోయే మార్పుల్ని ఒక అరగంట ముందుగానే తెలుసుకునే సిద్ధాంతాన్ని కనుగొన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం, పరిశోధనాలయం పైకప్పుపీదుండే రాడార్ యంత్రం తరంగాలతో ఆకాశాన్ని పరిశీలిస్తూ, నగర వాతావరణంలోనూ, పరిసర ప్రాంతాలవాతావరణంలోనూ జరుగబోయే మార్పుల్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటుంది. ఈ రాడార్ యంత్రం అందించే భోగటా సహాయంతో, సుశిక్షితులైన ఉద్యోగులు క్షణార్థాన్లో అంచనాలువేసి, మరో అరగంటలో వాతావరణం ఎలా ఉంటుంది, వాన మబ్బులు ఏ దిక్కుగా, ఎంత వేగంతో పయనిస్తున్నాయి. ఎప్పుడు. ఎక్కడ వర్షిస్తాయి అనే విషయాల్ని ప్రజలకు స్కైరైటర్ ద్వారా తెలియపరుచ గలుగుతారు.

ప్రొఫెసర్ రోల్ కనిపెట్టిన ఈ స్కైరైటర్ దేవుర్లోని పనివారికి ఎంతో తోడ్పడుతుంది. ఇదివరలో సరైన వాతావరణ సూచనలు అందకపోవటంవలన నష్టమే వాటిల్లుతుండేది. నౌకల్లోకి పరుగులనూ ఎత్తుతున్నప్పుడు, నౌకలపుండి దించుతున్నప్పుడు అనుకోకుండా వర్షం రావటం, పరుగులు తడిసిపోవటం జరిగేది ఒక్కోసారి వర్షం మొస్తుందని, పనిమానేసి కూర్చుంటే, వాన మబ్బులు వర్షించకుండా వెళ్ళిపోవటం, ఆ పూట పని దండగవటం జరిగేది. ఈ స్కైరైటర్ ద్వారా మరో అర గంటలో వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకోవటం వలన ఇక వారి కీటువంటి ఇబ్బందులు కల్గవు. వాతావరణ సూచనల ననుసరించి తమ కార్యకలాపాన్ని ముందుగానే నిర్ణయించుకోవచ్చు. ప్రస్తుతం హోంబర్‌లో జరుగుతున్న వాతావరణ పరిశోధనలు ఇంకా తొలి దశలోనే ఉన్నా, నిత్యజీవితానికి ప్రత్యక్షంగా ఎంతో ఉపకరిస్తుంది. ఒక్క నావికులకే గాక, పరిశ్రమలో పనిచేసేవారికి, వ్యవసాయదారులకు దేశంలోని ప్రతి ఒక్కరికీ, దైనందిన జీవితంలో తోడునీడగా ఉంటుంది.

(యు పి యస్)

వాతావరణ తెలియజేసే సరికొత్త విశేషాన్ని హోమ్‌బర్గ్ నౌకా వాతావరణ పరిశోధనాలయం వారు రూపొందించారు. ఈ విశేషం ఇంకా తొలి దశలోనే ఉన్నప్పటికీ, ఒక్క నౌకా యానానికేగాక, పారిశ్రామిక రంగంలోనూ, వ్యవసాయ రంగంలోనూ ప్రజలు నిత్యజీవితవిధుల్ని నిర్వర్తించుకోడానికి ఎంతో తోడ్పడుతుంది. వాతావరణాన్ని ఇంకా వివరంగా తెలియపర్చేందుకుగాను, ఈ పద్ధతిని అభివృద్ధిచేసే ప్రయోగాలు జరుగుతున్నాయి.

అంతర్జాతీయ ఫల, పుష్ప ప్రదర్శనలో ఈ వాతావరణ సూచనలను గుర్తించిన ద్వితీయ ప్రయోగం జరుపబడుతున్నది. ప్రదర్శన ప్రదేశంలోవున్న ఒక ధనిష్ఠంధం పైన ఈ 'స్కైరైటర్' అనబడే వెలుగు సూచికను అందరికీ కన్పించేట్లు ఏర్పరచారు. ప్రదర్శనను తిలకించటానికి కొచ్చిన ప్రేక్షకులందరూ, ఈ వెలుగు సూచికను చూచి, వర్షాగమనాన్ని తెలుసుకొని తడిసిపోకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. ఈ వాతావరణ సూచనలు నగరంలోని నిత్య జీవితానికి తోడ్పడేట్లు ప్రయోగాలు జరుపబడుతున్నాయి. గృహిణులకు, తమ తమ కార్యాలయాలకు వెళ్ళేచే ఉద్యోగులకు, ఈ హెచ్చరికలు ఎంతో తోడ్పడుతాయి. ముమ్ముందు ఈ వాతావరణ సూచనలను వివరంగా తెలియచేసే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వర్షం వచ్చే పక్షంలో జల్లు, చినుకులు ఎంతసేపుంటాయి. ఆపైన వానగా, కుండపోతగా, ఎప్పుడు మారుతుంది. అనే వివరాలు వెల్లడించ బడుతాయి. ఈ హెచ్చరిక ననుసరించి, ప్రజలు తమ తమ కార్యకలాపాల్లో మార్పులు చేసుకోవచ్చు.

ఈ వాతావరణ విశేషం ఇంకా తొలి దశలోనే ఉన్నా, నిత్యజీవితానికి ప్రత్యక్షంగా ఎంతో ఉపకరిస్తుంది. ఒక్క నావికులకే గాక, పరిశ్రమలో పనిచేసేవారికి, వ్యవసాయదారులకు దేశంలోని ప్రతి ఒక్కరికీ, దైనందిన జీవితంలో తోడునీడగా ఉంటుంది.

(యు పి యస్)

# రోడ్డు ప్రమాదాల నివారణ: కొన్ని ప్రయోగాలు

### శ్రీ ఫ్రిడ్జ్‌వాల్

మ్యూనిచ్ నగరానికి ఎనభై కిలోమీటర్లదూరంలోఉన్న ట్రూడెట్ గ్రామంలోని రెండువందల మీటర్ల పొడవు పదకొండు మీటర్లు వెడల్పుగల వీధిని ప్రయోగాల కోసం, జర్మన్ విద్యుత్ పరిశోధనకు చెందిన శాస్త్రవేత్తలు ప్రత్యేకించారు. మోటారిస్టులకు, పసలు లాగే రాత్రిళ్లు గూడా దృష్టి అనే విధంగా వీధుల్ని రాత్రి సమయాల్లో తగు విధంగా కాంతి వంతం చేయటానికి జరుగుతున్న పరిశోధనలు, దేశదేశాల్లోనూ కుతూహలాన్ని ఆశ్చర్యాన్ని రేపాయి.

ప్రయోగాత్మకమైన ఈ వెలుగు బాట ప్రఖ్యాతి గాంచిన జర్మన్ విద్యుచ్ఛక్తి సంస్థ వారి ఆధ్వరణలో నిర్మించబడింది. కాంక్రీట్, యాస్ఫాల్ట్‌తో కాంక్రీట్ యాస్ఫాల్ట్ మూడు వారలుగా నిర్మింపబడిన ఈ రోడ్డుకు ఇరు ప్రక్కలా రకరకాలైన విద్యుద్దీపాలను, వివిధ కోణాల్లోనూ, వివిధ అంతస్తుల్లో అమర్చారు. విద్యుద్దీపాలను అటూ, ఇటూ, పైకి క్రిందకు, ఇష్టానుసారం మార్చుకోవచ్చు. దూరాన్ని మారుస్తూ దిష్టి బొమ్మలపై ప్రయోగాలు చేస్తారు.

వర్షం కురవటం వలన రోడ్డు తేమగా ఉంటుంది. అటువంటి సమయంలో విద్యుద్దీపాల కాంతి రోడ్డుమీద పడి, పరివర్తనచెంది, మోటారిస్టుల కళ్లకు మిరుమిట్లు గొల్పుతుంది. ప్రమాదాలకు దారితీస్తుంది. అందువల్ల రోడ్డు తేమగా ఉన్నప్పుడు కాంతితో ఎటువంటి మార్పులు తీసుకురావాలి అనే విషయంపై గూడా ప్రయోగాలు జరుగుతున్నాయి. మోటారిస్టులకు స్వయంగా తెలిసి, రకరకాల కాంతిలో వారి దృష్టి ఎలా ఉంటుంది మొదలైన ప్రత్యక్ష ప్రయోగాలు కూడా చేస్తున్నారు.

రోడ్డు రంగుకు, కాంతి పరివర్తనకు గల సంబంధం రోడ్డు ఉపరితలాన్నిరుపరించి కాంతివంతం చేయటం, కేవలం కాంతి వలన జరిగే ప్రమాదాలను అరికట్టటం మొదలైన విషయాలపై జరుగుతున్న ప్రయోగాలు జయప్రద మవుతాయని, త్వరలోనే దేశంలోని వీధులను వాకలో కాంతివంతం చేయగల సిద్ధాంతాన్ని రూపొందించగలమని నిపుణులు భావిస్తున్నారు.

(యు. పి. యస్.)

# రాష్ట్రవార్తలు

## తూర్పుగోదావరిలో ప్రణాళికా ప్రచారం

### బి. డి. ఓ. ల కృషి: శ్రీ బాజీ సంతృప్తి

(స్వకీయ: లేఖరి)

కాకినాడ, జూలై 20: జిల్లాలో అయా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు చేసిన ప్రణాళికా ప్రచారకృషిపట్ల పంచాయతీ ప్రణాళికా ప్రచార పరిశీలకబృందం కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. బాజి సంతృప్తిని వెల్లడించారు.

ఈ పరిశీలకబృందాన్ని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ నియమించింది. శ్రీ బాజి కొన్ని గ్రామీణ ప్రాంతాల సందర్శించారు. నిన్న ఉదయం జిల్లాకలెక్టరు కార్యాలయంలో జరిగిన పురప్రముఖుల సమావేశంలో శ్రీ బాజి ఉపన్యసిస్తూ, ప్రజలకు ప్రణాళికనుగూర్చి బోధించేందుకు రూపొందించిన వివిధరకాల కార్యక్రమాలను వివరించారు. ప్రచారసాధనంగా డాక్యుమెంటరీ చిత్రాలప్రాతను వివరించారు. ప్రణాళికా ప్రచారాభివృద్ధికి సూచనలు చేయవలసిందిగా సభ్యులను కోరారు. ప్రచారానికి వాడుకభాషను ఉపయోగించాలని, ప్రణాళికను గూర్చి ప్రజలకు తెలియజెప్పేందుకు గ్రామాలలో తరచు సమావేశాలు జరపాలని, ఎక్కువ యాత్రలనుకూడా పోత్సహించాలని, ప్రణాళికా ప్రచారమనిని సాంఘిక పంక్షేమ సంస్థలకు అప్పజెప్పి అందుకు తగినవసతులు కల్పించాలని శ్రీ టి. కె. బి. శాస్త్రి సూచించారు. ఆ మెచూర్ నాటకసంఘాలు ప్రజల్లో ప్రణాళికా భావాలను కల్పించే నాటకాలను ప్రదర్శించేట్లుగా వాటిని ప్రోత్సహించాలని శ్రీ కె. ఎం. ముకుందరావు సూచించారు,

పి. ఆర్. గవర్నమెంట్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ పి. శ్రీరామ్, మున్సిపల్ చైర్మన్ శ్రీ మంకర అప్పారావు, హెడ్మాస్టరు శ్రీ వి. సుబ్బారావు తదితరులు చర్చలో పాల్గొన్నారు; ప్రణాళికా ప్రచారాభివృద్ధికి నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ ప్రజలలో ప్రణాళికాభావాన్ని కల్పించేందుకు గాను ప్రణాళికా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయతీలకు, సమితులకు వసతులు కల్పించాలన్నారు.

అంతకుముందు కలెక్టరు డా॥ రామ్ కె. వేపా శ్రీ బాజీకి అతిథులను పరిచయం చేశారు.

## రాయదుర్గం భూతనభా బ్యాంకు సర్వసభ్యసభ

రాయదుర్గం, జూలై 16: స్థానికసహకార భూమి తనఖాబ్యాంకు ప్రథమ సర్వసభ్య సమావేశం గతశనివారం శ్రీ . కేశన్న అధ్యక్షతన జరిగినది. గౌరవకార్యదర్శి శ్రీ ఎం. వి; లక్ష్మీపతిబ్యాంకు కార్యక్రమాలను వివరించారు. అనంతపురం కో-ఆపరేటివ్ సబ్—రిజిస్ట్రార్ శ్రీ తుమ్మపూడి శ్రీరాములుశెట్టి మాట్లాడుతూ అధికారోపాధ్యక్షుని సాధించాలని కోరారు. శ్రీ ఎం. వి. లక్ష్మీపతి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

## అంధుని సంగీత ప్రావీణ్యం

నెల్లూరు జూలై 20: నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా వాస్తవ్యుడు శ్రీ కె. మల్లారెడ్డి పుట్టుకతోనే అంధుడు. ఈ వెల 7 వ తేదీన ఆత్మకూరు సినిమాహాలులో తమ గానకళా ప్రదర్శనముచే పలువురు అధికారులను ముగ్ధులుగావించారు సదస్యులు శ్రీ సుబ్బారెడ్డిని ఉచితరీతిని సత్కరించారు (స్వ. వి.)

## ప్రతి కుటుంబానికి 2 ఎకరాలు పట్టా

### రాయదుర్గం స్వర్ణకారుల విజ్ఞప్తి

రాయదుర్గం, జూలై 16: రాయదుర్గం స్వర్ణకారులు గత శుక్రవారం శ్రీ ఇబ్రహీం సాహెబ్ అధ్యక్షతన సమావేశమై, భైరవానితిప్ప ప్రాజెక్టు ఎడమకాలక్రింద ప్రతి కుటుంబానికి 2 ఎకరాభూమి పట్టా ఇవ్వాలనీ, రు 2 వేలు అప్పుగా యివ్వాలనీ, కుప్పంలోవలె 'మార్కులీ' పరిశ్రమను నెలకొల్పాలనీ, తమ పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. క్రిందివారితో స్వర్ణకారుల సంఘం కార్యవర్గం ఏర్పాటు చేయబడినది. శ్రీయుతులు వీరభద్రప్ప (అధ్యక్షుడు), చాయప్ప (కార్యదర్శి), హుసేన్ (కోశాధికారి), మహమ్మద్‌ఖాన్, కె. అబ్దుల్లా, నటరాజఆచారి, కృష్ణమూర్తి ఆచారి, మల్లేశప్పఆచారి, అమీరుహాజా, నబీసాబ్ (సభ్యులు) (స్వ. వి.)

## పాల విక్రేతలకు హెచ్చరిక

ఒంగోలు, జూలై 16: పాల విక్రేతలు పాలు కల్తీచేసి అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయమై వచ్చే ఫిర్యాదులపై మున్సిపల్ ఆరోగ్యశాఖ చర్యతీసుకుంటుందని కమీషనర్ శ్రీ జి. శేషేంద్ర శర్మ పాల విక్రేతలను హెచ్చరించారు.

ఒంగోలు పురపాలకసంఘం ఆరోగ్యశాఖాధికారుల ఆధ్వర్యాన, కమీషనర్ ఇటీవల పాల విక్రేతల సమావేశాన్ని ఏర్పాటుచేసిన సందర్భంగా హెచ్చరించారు. ప్రజారోగ్యముప్రస్తావ్య కల్తీలేని పాలు విక్రయించడములో జాగ్రత్త వహించాలని కమీషనర్ కోరారు. సమావేశానికి ఒంగోలు తాలూకా పాడి యూనియన్ అధ్యక్షుడు శ్రీ లోండా నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. కల్తీలేని పాలు ప్రజలకు అమ్మాలని శ్రీ కె. ఎల్. నరసింహం విజ్ఞప్తి చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. వి. శేషగిరి మాట్లాడిన తరువాత శ్రీ వారవరెడ్డి మాట్లాడుతూ, కల్తీనిరోధక చట్టం నిబంధనలు కల్తీ నేరము లకు జైలు శిక్ష విధించేందుకు వీలుగా కఠినం చేయబడుతున్నవన్నారు. మున్సిపల్ కమీషనర్ సందర్భసమర్పణ చేశారు. (స్వ. వి.)

## శ్రీ కాశీ కృష్ణాచార్యుల 92 వ జన్మదినోత్సవం

గుంటూరు, జులై 20: ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవులు శ్రీ కాశీ కృష్ణాచార్యుల వారి 92 వ జన్మదినోత్సవము 14, 15 తేదీలలో యిక్కడ మోహన కృష్ణ వాయకన్సిమి వారి ఆలయములో విజ్ఞాన వివర్ధిని పరిషత్ ఆధ్వర్యాన అత్యైభవముగా జరిగినది. ఈ జన్మదినోత్సవములకు శ్రీ దేవరాజ పానుమంతరావు వంతులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భములో శ్రీ ఆచార్యులవారు కొన్నివారు వాన్నప్పులు వేదవేదాంత పారిణామగు బ్రహ్మశ్రీ భాగిపాల రామచంద్రశాస్త్రిగారిని ఘనముగ సన్మానించారు. 116/బు బహూకరించి బంగారుపతకము మొనగి అర్చించారు. తమ జీవితాంతముగడను ప్రతి సంవత్సరము ఒక్కొక్క విద్వాంసుని సన్మానించగలమని శ్రీ ఆచార్యులవారు ప్రకటించారు.

తమకుచేసిన సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ రామచంద్రశాస్త్రిగారు యీ సన్మానము తమ జీవితములో మరుపురాని ఘట్టమని సంస్కృత భాషలో, ఆ భాషా ప్రచారమునకు శ్రీ ఆచార్యులవారి ప్రగాఢమైన వాంఛను యీ సన్మానం వెల్లడి చేస్తున్నదన్నారు.

శ్రీ ఎస్. పి. ఆంజనేయ భాగవతార్ పండితత్వమును, విలూరు వాస్తవ్యులు శ్రీ సీతారామశాస్త్రి శ్లోకములను పదివి భక్తితో సమర్పించుకొన్నారు

సభాధ్యక్షులు శ్రీ దేవరాజ పానుమంతరావు తమ ప్రసంగములో శ్రీ ఆచార్యులవారు తపశ్శేషించిన జీవితమును సంస్కృతభాషలోని అమూల్యమైన రహస్యమును ప్రకటించుటకొరకు వినియోగించవలయునని విజ్ఞప్తి చేశారు

ఈ ఉత్సవ సందర్భములో బాలబాలికలచే సంస్కృతభాషలో "త్రిభువన విజయం" అత్యంత ఆకర్షణీయంగా నిర్వహింపబడింది. "గీతోపదేశ"మను సంస్కృత నాటిక బాలబాలికచే రసవంతంగా ప్రదర్శింపబడింది.

విజ్ఞాన వివర్ధిని పరిషత్ కార్యదర్శి శ్రీ వి. నరసింహాచార్యులు స్వాగత వచనములు పలికి కార్యక్రమాన్ని నిశదీకరించారు. (స్వ.వి.)

## తెలివి తేటలు

పదిహేడు వందల యాభై రెండవ సంవత్సరంలో దక్షిణ జర్మనీలోని ఇపెన్ గ్రామవాసులు చూడ ముచ్చటైన టౌన్ హాల్ భవనాన్ని నిర్మించ తలపెట్టారు కాని, పీక్ మహా వృక్షమొకటి భవన నిర్మాణ ప్రదేశంలో మధ్యన అడ్డునిలిచింది. ఆ మహా వృక్షాన్ని కొట్టి

# చైనా యుద్ధధోరణి పిరికి తనమే చూపుతుంది

## పీరత్వంలేదని క్రుశ్చేవ్ విమర్శ

మాస్కో, జులై 20. హంగరీ ప్రతినిధివర్గంగౌరవార్థం క్రెమ్లిన్‌లో జరిగిన ఒక సభలో ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, తాను వ్రాసుకొనివచ్చిన అంశాలపై 10 నిమిషాలపాటు ప్రసంగించినమీదట, సంగతి మార్చి యుద్ధం అవివేకమని అన్నారు చైనాపై బాటు మాటుగా నిశితవిమర్శలుచేశారు.

"యుద్ధోన్మాదులు" తోణికి ఖండిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థపై ఆధిక్యత చూపదలచిన సోషలిజం కోరుతున్నది శాంతి కాని సమంకాదని నొక్కివక్కాణించారు.

"విప్లవం సాగించింది యుద్ధాలకూ వింధ్వంసాలకూ కాదు, సృష్టికి, శాంతికి అని ఆయన వక్కాణించారు.

శవాలపై నవసమాజం నిర్మించాలని వాదించడం శుద్ధ అవివేకమంటే అణ్వస్త్ర యుద్ధం పిమ్మటకూడా బ్రతికివున్నవారు, వచ్చినవారే చేలు అని అనూయపడగలరని నొక్కివక్కాణించారు.

ధైర్యసాహసాలవల్ల లౌకికవిలికి తనవల్ల యుద్ధోన్మాదం నశించిందంటూ పెట్టుబడిదారీ వ్యవస్థతో శాంతియుతమైన పోటీలో సామ్యవాద వ్యవస్థ గెలుపొందలేదనే భీతికూడా అట్టి ఆలోచనలకు కారణమని అన్నారు.

యుద్ధమూ, విప్లవమూ సాగాలనేవారు తీవ్రవాదులూ కొందరిని వాదులాడేశోక్యం పటి. పీడిస్తున్నదన్నారు.

సోవియెట్ నాయకులను పదమ్యుడను వెయ్యడానికి చైనీయులు యత్నిస్తున్నారనీ గూఢార్థంతో నిందించారు.

"స్టాలిన్ కాలంలోని దురాలాలు తిరిగి జరగవు. ప్రజలు ఆమోదించే ఇతర మార్గాలు వున్నవి" అని శ్రీ క్రుశ్చేవ్ చెప్పేనారికి పదమ్పులు బిగ్గరగా హర్షధ్వనాలు చేశారు.

సమరంకోసం కాక శాంతియుత జీవనం నిమిత్తం రష్యాలో విప్లవం సాగించారనుకూడా ఆయన ఒకసందర్భంలో వాక్రుచ్చారు.

### సామ్రాజ్యవాదంపై జయం

ఆర్థిక, సాంస్కృతిక, విజ్ఞాన శాస్త్ర రంగాలలో సామ్రాజ్యవాదులను దీటుకోవ్యూలని క్రుశ్చేవ్ గట్టిగా పలికినప్పుడుకూడా పదమ్పులు మిన్నుముట్టే హర్షధ్వనాలు వినవచ్చాయి.

శ్రీ క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"ప్రపంచ శ్రామికకోటిగా ఉజ్జ్వల భవిష్యత్తువున్నది. అయితే శీఘ్రంగా గమ్యం చేరేందుకు నిరంతర నిర్విరామకృషి జరపాలి.

సోషలిస్టు వ్యవస్థలో పరిస్థితులు మారుతున్నవి; అభివృద్ధి చెందుతున్నవి. మనవ్యవస్థ ఆధిక్యతను చాటిచెప్పేందుకు మనం ఇంకా గట్టిగా కృషిచెయ్యాలి.

"బ్రిటన్, అమెరికాల శ్రామికకోటి మొత్తం కమ్యూనిస్టు ప్రపంచం ప్రజలలో చేతులు కలిపే రోజు వస్తాయి.

"ఒకప్పుడు పాశ్చాత్యులు తమ్మనులను చులకనగా చూసేవారు. కాని ఇప్పుడు వారే పోటీలో సాధనలను మెచ్చుకుంటున్నారు.

"ఇప్పుడు కావలసింది అణ్వస్త్ర యుద్ధం కాదు ఎట్టిపరిస్థితులలోనూ జరగకుండా సోషలిస్టు పెట్టుబడిదారీ వ్యవస్థలమధ్య పోటీలయుద్ధం జరగాలి. ఈ యుద్ధంలో సామ్యవాద వ్యవస్థకే విజయం సాధించాలి.

ఇక సైనికరంగమంటారా మనం శత్రువును ఎవడో జయించామ, మనపై దాడి చేయలేక నామరూపాలు లేకుండా వణించిపోతామని శత్రువు గ్రహించి వున్నాడు."

నిరంకుశుల గురించి ప్రస్తావించి వారం లేకుండా నశించిన విధం గుర్తుపెట్టుకుని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు.

### వరంగల్‌లో మశూచి: 70 మంది మృతి

వరంగల్, జులై 18. వరంగల్ నగరంలో మశూచి వ్యాధి క్రమంగా విస్తరిస్తున్నట్లు వార్తలందు తున్నాయి. ఈ నగరంలోని 11 వ వార్డు అగు కాకతీయనగర్‌లో గడచిన రెండురోజులుగా సుమారు 300 మందికి ఈ వ్యాధినోకి ఈ వాటికి సుమారు 70 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఈ మరణించిన వారిలో రెండు సంవత్సరాలనుండి 10 సంవత్సరాలలోపు వయస్సుగలవారే అధికంగా వున్నందున జనం ఆందోళన పడుతున్నారు.

మశూచి నిరోధకశాఖవారు ఈనెల 5 వ తేదీ నుండి టీకాలువేసే కార్యక్రమాన్ని తీసుకుని ఇంటింటికి వెళ్లి టీకాలు వేస్తున్నారు. అయితే ఈ కాకీబస్తీలో టీకాలువేసిన తర్వాత కూడా మశూచి సోకటం మరణించటం జరుగుతున్నది. కాబట్టి ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటుచేయమని యూత్ ఫెడరేషన్ కార్యదర్శి కోరుతున్నారు. (స్వ. వి.)

### ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, జులై 19: వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసరావు ఆర్థిక శాఖలో శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ స్థానే డిప్యూటీ కలెక్టరుగా నియమించారు. శ్రీ సూర్యనారాయణను సైనాన్సు ఆఫీసర్ "ట్రయినింగ్ రిజర్వు" ఏర్పాటులో శిక్షణకు పంపారు.

సాంఘికసంక్షేమ డైరెక్టరు శ్రీ యం. భగవంతరావుకు జులై 16 నుండి 60 రోజులు శలవు మంజూరుచేశారు.

శ్రీకాకుళం జిల్లాలో శ్రీ వి. వాసుదేవరావును తృతీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

కేంద్ర ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ కర్నూలు వచ్చినప్పుడు అభయగృహాన్ని సందర్శించి, సాంఘికసంక్షేమ కార్యకర్తలతో సమాలోచనలు కొనసాగించారు.

# చైనా రష్యా తగాదా

## క్రుశ్చేవ్ వైఖరి

మాస్కో, జులై 20: నిన్న హంగరీ ప్రధానికి జరిగిన విందులో మాట్లాడుతూ శ్రీ క్రుశ్చేవ్ చైనా-రష్యా సిద్ధాంత వివాదాన్ని గూర్చి పాశ్చాత్యరాజ్యాల విలేకరులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా "నేను ఆ మంటనాలలో పాల్గొనడంలేదు" అని చెప్పారు.

ఆ సంతనాలకు నేను నాయకత్వం వహించడం లేదు అన్నారు.

ఈ మంతనాలకు వచ్చిన చైనావారిని కలిపేటట్టుకు ఈ ప్రయత్నం పాశ్చాత్యరాజ్యాల విలేకరులకు చాలక్ష్యంగా వున్నది అనగా "ఆవని తెలిక ఖయిలే వారే విలేకరులు కాకపోయారు. ఏమంత అయినా చేస్తారు" అని శ్రీ క్రుశ్చేవ్ సమాధానం చెప్పారు.

ఈ విందుకు చైనా రాయబారి శ్రీ పాక్-ట్సు-లీగూడా వచ్చారు. ఆయన గూడా ఈ సిద్ధాంత మతనాలనుగూర్చి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# సోవియట్ గూఢచారులతో కుట్ర

## అమెరికా నౌకాబల ఉద్యోగి నేరం

న్యూయార్కు, జులై 20: సోవియట్ గూఢచారులతో కలసి కుట్రపన్నినట్లు ఒక అమెరికా నౌకాబలోద్యోగిపై నేరం అభియోగం చేయబడింది.

బ్రిటన్‌లో ఈ ఉద్యోగి రష్యన్ గూఢచారులతో సంబంధం పెట్టుకున్నాడట.

ఈ ఉద్యోగిపేరు యూజీన్ డమ్మండ్ ఇతడు ఫిబ్రవరి ఫెడరల్ న్యాయస్థానం ఖైదీ ఇతడు నేరమన్నదని తెల్పింది. ఇతని మరణశిక్ష పడవచ్చు.

# ట్రక్కు ప్రమాదంలో 9 మంది మరణం

## ఉస్మానాబాద్‌వద్ద దుర్ఘటన

షోలాపూర్, జులై 20: ప్రయాణిస్తున్న ఒక ట్రక్కువల్లకిందుగా పడి పోవటంలో 9 మంది మృతి చెందారు. 27 మంది గాయపడ్డారు.

ఈ దుర్ఘటన ఉస్మానాబాద్‌కు 10 మైళ్లలో అలాసీగ్గర గతరాత్రి అర్ధరాత్రివేళ సంభవించినట్లు తెలిసింది.

55 మంది యేదాసి అనే గ్రామానికి పెళ్లి చూడటానికి వెళ్లి తిరిగి ఆలాసేవస్తూ వుండగా ఇది జరిగింది. ట్రక్కు డ్రయివరును అరెస్టుచేశారు.

# కాంగ్రెస్‌వారి తగాదాలపై పార్లమెంటరీబోర్డు పరిశీలన

## —కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 20 కేరళ, ఉత్కళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పంజాబులలో కాంగ్రెస్ వారి అంతఃకలహాలను కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు పరిశీలించాలని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

పార్లమెంటరీబోర్డు ఈ సాయంకాలం సమావేశం కాబోతున్నది.

ఇవాళ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం రెండుగంటల పేపు జరిగినదనీ, అయితే అందులో రాష్ట్రాలలో కాంగ్రెస్‌వారి తగాదాలనుగురించి సవివరంగా చర్చించలేదనీ, బాధ్యతగల కాంగ్రెస్‌వారు కుటు సంస్థను గురించి వ్యవహారాంపై తొందరపడి ప్రకటనలు చేస్తుండటం మొదలైన విషయాలను సర్వసాధారణంగా చర్చించారని, ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికీ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ తగాదాలనుగురించిన సర్వ వివరాలు ఎట్లాగూ అడిగిన వర్గంవారి పరిశీలనలో ఉన్నాయికాబట్టి వారే ఈ విషయాలన్నీ చర్చిస్తారనికూడా ఆయన అన్నారు.

బీహార్‌లో కాంగ్రెస్ ఝార్ఖండ్‌పార్టీల విలీనాన్ని కార్యవర్గం సడు ఆమోదించింది.

ఈ విలీన వ్యవహారం గురించి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య కార్యవర్గానికి నివేదించారు. ఆ ప్రతిపాదనపై ఒక గంట సేపు చర్చ జరిగింది.

ఈ ప్రతిపాదన ననుసరించి ఝార్ఖండ్ పార్టీ ప్రతినిధులకు బీహార్ కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘంలోనూ ఇతర కాంగ్రెస్ సంఘాలన్నిటిలోనూ ప్రాతినిధ్యమిస్తారు. ఝార్ఖండ్ ప్రాంతంలో అభివృద్ధి పథకాలను ఏర్పాటు చేస్తారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఇవ్వాళ నిశ్చయించింది. ఈ సమావేశం రహస్యంగా జరుగుతుంది. పత్రికా ప్రతినిధులు వెళ్లిపోవలసి రావిన్నరు.

ఈమధ్య జరిగిన ఉపన్నికలలో కాంగ్రెస్ పొందిన అపజయాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

అక్టోబర్ ఆఖరు వారంలో జయపూర్‌లో అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాన్ని జరపడానికి 1964 జనవరి 12 గా రీలో కాంగ్రెస్ సమావేశాలు జరపడానికి కార్యవర్గం నిశ్చయించింది.

# 14 ఏళ్ల కుర్రవాని దారుణ హత్య

భారణాసి, జులై 20: అర్జున్‌సింగ్ అనే బాలుడిపోటు దొంగతనాలకు ముఠా, 14 ఏళ్ల కుర్రవాణ్ణి నిర్దాక్షిణ్యంగా రంపివేసింది.

ఈ కుర్రవాని తండ్రి జౌన్‌పూర్ గ్రామం. యు.పి.లో ప్రతేశాద్ సమీపంలోవుంది.

ఇతనిని ఈ దొంగలముఠా 20 రోజుల క్రిందట ఎత్తుకుపోయింది. వెయ్యిరూపాయలు ఇస్తే వదిలిపెడతారని వారి తండ్రికి కబురు పెట్టింది. ఆ తండ్రి అంత మొత్తం పోగు చేయలేకపోయాడు. 500 రూపాయలు మాత్రం పోగుచేయగల్గాడు. దొంగలు వెయ్యి రూపాయలూ కావాలన్నారు. ఆ తండ్రి ఆ మొత్తాన్ని సమకూర్చకపోయాడంటవల్ల నిన్న ఆ కుర్రవాణ్ణి ఈ దొంగలు రంపివేశారు.

# 11 మంది పాకిస్తానీల అరెస్టు

కలకత్తా, జులై 19: వరి యెక్క ప్రమాణపత్రాలు లేకుండా అక్కడ నివశిస్తున్న 11 మంది పాకిస్తానీలను పోలీసులు అరెస్టు చేశారు.

# జాతీయ సంఘీభావ దినోత్సవం

## ఏటా అక్టోబరు 20 న పాటింపు: పౌరసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: భారతదేశంమీద చైనా దండయాత్ర చేసిన దినం—అక్టోబర్ 20—జాతీయ సంఘీభావ దినంగా పాటించడానికి కేంద్ర పౌరసంఘంవారు నిర్ణయించారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడగానే ఈ మండలి ఏర్పాటుచేయబడింది. వీరు ఎప్పుడు రాష్ట్రాలలోని తమ అన్ని శాఖలను అక్టోబరు 20 న ఈ ఉత్సవాలు జరిపించవలసిందిగా ఆదేశించారు.

నేటి ఈ మండలి సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, సమాచార మంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఆంధ్ర, గుజరాత్, బీహార్, మైసూర్, కేరళ, పంజాబ్, కాశ్మీర్ ముఖ్యమంత్రులు, శ్రీ అశోక్‌మెహతా ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

జవాన్లకు సౌకర్యాలు కల్పించడాన్నిగూర్చి, ప్రతిరాష్ట్రంలోను సైనికుల సేవా మండళ్లను ఏర్పాటుచేయడాన్నిగూర్చి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు జరిగాయి.

శ్రీ నవల్ తాతా అధ్యక్షతను వికలాంగులైన సైనికులకు వసతులు చూపించేందుకు ఒక సంఘం ఏర్పాటుచేయబడింది.

### మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జులై 19: ధర్మాదాయాలమంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి 23 వ తేదీన మూడోరోజు వెడతారు. మర్నాడు శ్రీశైలంవెళ్లి ప్రధానమంత్రి శ్రీ శైలం సందర్శనం సందర్భమున ఏర్పాట్లను తనిఖీ చేసి 25 న తిరిగి వస్తారు.

వ్యవసాయ సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జులై 21 న మహాబూబ్ నగర్‌వెళ్లి ఆ రోజు రాత్రికి తిరిగివస్తారు.

# గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

## ప్రభుత్వ విధానంలో ప్రాధాన్యం: మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరణ

కడప, జులై 20: గ్రామీణ ప్రాంతాలకు, ముఖ్యంగా గ్రామప్రాంతాలకు విద్యుచ్ఛక్తిసరఫరాపథకాలకు ప్రాధాన్యత నివ్వడమే ప్రభుత్వ విధానము. గ్రామాలకు విద్యుత్ సరఫరాచేసేపథకం ఆలస్యం లేకుండా అమలుజరుపబడుతుంది. అని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

రు 1,25,000 ల ఖర్చుతో నిర్మించిన, జిల్లా పరిషత్ కార్యాలయం ఆదనపు బ్లాకు భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యింకా ఇలా చెప్పారు:

"గ్రామాలకు విద్యుత్ సరఫరా పథకాల అమలుకు ప్రభుత్వము పూనుకున్నది. ఈ విషయంలో రాయలసీమలాంటి కొన్ని ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చింది. మూడవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పథకాలకు రు. 68 కోట్లు కేటాయించడమైనది. అందులో గ్రామాలకు విద్యుత్ సప్లయి పథకాలకు రు. 9 కోట్లు ఖర్చు చేయబడుతుంది.

రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడే విద్యుత్ కంటే, ఇరిగేషన్ అవసరాలకుగాను సరఫరా చేయవలసిందిగా కోరుతున్న విద్యుత్ ఎక్కువగా వుంటున్నది. ఇందుకు తోడుగా చైనా హఠాత్తుగా దురాక్రమణ జరపడంతో గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సప్లయి కార్యక్రమం అమలు మందగించింది. కొన్ని పథకాల అమలు తాత్కాలికంగా ఆపివేయవలసి వచ్చింది.

ప్రస్తుతము రోజూ 6 గంటలు మాత్రమే సరఫరాచేయబడుతున్న విద్యుత్‌వాడదని, అందువల్ల వ్యవసాయదారులకు పెంచటి ప్రయోజనముందదనే ఫిర్యాదు వున్నాను. రాష్ట్రాన్ని పారిశ్రామికమయంతం చేయడం అత్యంత అవసరం. విద్యుత్ సప్లయ్ కొరతవుంటే పారిశ్రామికాభివృద్ధిపథకాలు అమలుజరుపలేము. గనుక ఈ అవరోధాలను అధిగమించి, రాష్ట్రాన్ని పారిశ్రామికమయంతం చేయడానికి మార్గాలను ప్రభుత్వము రూపొందిస్తుందని ఆశిస్తున్నాను.

శాసనసభ్యులు పార్టీలకట్టల విశ్వాసానికన్నా, తమను ఎన్నుకున్న ప్రజలపట్ల విశ్వాసంగా వుండేందుకే ప్రాధాన్యతనివ్వాలి పార్టీ ఆదేశాలను వదలుకొని తమ నియోజకవర్గం ప్రజలకు ముందు సేవచేయాలి. లేకపోతే వ్యవస్థాపకం పోవ్వవచ్చు అవుతుంది; పరిపాలన క్షీణదశకు దిగజారే ప్రమాదమున్నది."

ఈ సందర్భంగా జరిగినసభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడుతూ, ప్రతిజిల్లా పరిషత్‌కు అదనపు బ్లాకు నిర్మాణార్థము రాష్ట్ర ప్రభుత్వము రు 1 లక్ష గ్రాంటుగా మంజూరుచేసిందని, అయితే కడప జిల్లా పరిషత్ నూతన బ్లాకుకు రు 125000 ల ఖర్చు చేయవలసి వచ్చినదని, గనుక ఎక్కువ ఖర్చు చేసిన రు 25 వేలు మొత్తాన్ని కూడా గ్రాంటుగా మంజూరుచేసిందిగా ప్రభుత్వానికి సిఫార్సుచేయవలసిందిగా మంత్రి గార్ని కోరారు. గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాపథకాన్ని అమలు జరుపడం అవశ్యమని విజ్ఞప్తి చేస్తూ, ఈ విషయంలో ప్రభుత్వం కడపజిల్లా పట్ల సవతితల్లి వైఖరి చూపిందన్నారు. తుంగభద్ర ఎగువ కాల్వయిన్నదే సిద్ధించేట్లు లేదని, అది వచ్చిన క్షామప్రాంతమైన కడపజిల్లాకు ప్రయోజనమందదని, ఏదైనా ఇరిగేషన్ ప్రాజెక్టు వస్తుందనే ఆశలేదని శ్రీ బసిరెడ్డి అన్నారు. వాగుభగము చలాకుకు బావుల క్రింద వున్నాయి గనుక, గ్రామాలకు విద్యుత్ సరఫరా పథకం అమలును శీఘ్రగతిని ప్రభుత్వం జరుగుకపోతేజిల్లాలో అధికారోత్పత్తిని సాధించే అవకాశం కనిపించడం లేదన్నారు. గనుక గ్రామాలకు విద్యుత్ సరఫరాచేసే పథకాలకు ప్రాధాన్యమివ్వాలనీ, బావులకు సబ్సిడీలు యివ్వడంలో మరింత ఉదారంగా వ్యవహరించాలనీ శ్రీ బసిరెడ్డి కోరారు.

పుదుచ్చేరి, జులై 20: పాండిచ్చేరి శాసనసభ నేడు సమావేశమైంది, మొత్తం 37 మంది సభ్యులలోను 31 మందిమాత్రమే నేటి సమావేశానికి హాజరైనారు. 22 న సభాపతి ఎన్నిక జరుగుతుంది.

# ఎరువుల దిగుమతికి విదేశీద్రవ్యం

## కేటాయింపును పెంచుతూ ప్రణాళికాసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 20: ప్రణాళికాసంఘం నిన్న సమావేశమై వ్యవసాయ కార్యక్రమాలకు సంబంధించిన వ్యవహారాలను చర్చించి ఎరువులు, చెట్ల నరికివేత పరికరాలు, త్రవ్వకపు యంత్రాలు, డీసెల్ ఇంజన్లు మొదలైన ముఖ్యమైన సామగ్రులకు దిగుమతికిగాను విదేశీద్రవ్యపు కేటాయింపులను హెచ్చించింది.

దేశంయొక్క అభివృద్ధి, జాతీయ ఆదాయం పెరగడానికి వ్యవసాయంరంగంలో అభివృద్ధి అత్యంతము అవసరం. గనుక, ఆ కార్యక్రమాలకు ప్రణాళికా సంఘం ప్రాముఖ్యం ఇస్తున్నది. ఈ మధ్య రాష్ట్రాలలో తిరిగి వచ్చిన పరిశీలక బృందాల వారు సిఫార్సులను గురించి కూడా ఈ సందర్భంలో చర్చలు జరిగాయి.

### రైల్వే ఇంజనీర్ సాహసం

బొంబాయి, జులై 17 పశ్చిమ రైలులో రైలుమార్గం పొడవునా సంకేతం తెలియజేయటానికి పశ్చిమరైల్వే ఆసిస్టెంటు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ చంద్రమణి జూలై 5 వ తేదీన పొడవైన రైలుమార్గంపై ట్రాలీమీద సుమారు 1000 మైళ్ళదూరం ప్రయాణంచేసినట్లు ఇవాట రైల్వే అధికారులు వెల్లడిచేశారు.

శ్రీ చంద్రమణి అంబర్‌గాన్‌కు వచ్చియున్న సమయంలో వరదలు రావటంతో కంట్రోలు రూంతో సంబంధాలు తెగిపోయాయి.

రైలుమార్గం పొడైనసంగతి తెలియకపోతే బొంబాయికి వచ్చే రైళ్ళకు ఘోర ప్రమాదాలు సంభవించవచ్చును. అందువల్ల శ్రీ చంద్రమణి ట్రాలీమీద పంజాబ్‌కు వెళ్ళి అక్కడినుండి బల్లార్ కంట్రోలు రూంకు ఈ విషయాన్ని తెలియజేశారు.

వరదనీరు రైలుమార్గం క్రింది భూమిని సుమారు 1000 అడుగుల పొడవునా తుడిచిపెట్టింది. ట్రాలీ ఎటువంటి ప్రమాదం సంభవించినా ఇంజనీరు వారితోబాటు వున్నవారు 30 అడుగుల దిగువకు నీళ్ళలో పడిగతికి కలదని తెలుస్తున్నది. (స్వ. వి.)

# నీఫాపోరాటంపై చైనా ప్రచారపు తంతు

## మరణించిన సైనికుల చేతుల్లో తుపాకులుంచి లొంగిపోతున్నట్లు చలన చిత్రాలు

### ఋణదాతల సమావేశం

#### అదనపు సహాయంపై నిర్ణయం వాయిదా

వాషింగ్టన్, జులై 19: భారత ఋణదాతల సమావేశం నేటిఉదయం ఒక అరగంట సేపు జరిగినతర్వాత, భారతదేశానికి ఇచ్చే అదనపు సహాయం విషయంలో నిర్ణయమూ చేయకుండా వాయిదా పడింది.

ఈ సమావేశం నిన్న ప్రారంభమయింది. నిన్నటి చర్చలు ఒక ముప్పావు గంటసేపు జరిగాయి.

మళ్ళీ 24 న ఏరు సమావేశమవుతారనీ అప్పుడు ఆ నిర్ణయం జరుగుతుందనీ తెలిసింది.

ఈ ఋణదాతలు జూన్ మొదటివారంలో పారిస్‌లో సమావేశమై భారత్ తృతీయ ప్రణాళికలో తృతీయవర్షపు ఖర్చులకు 915 మిలియన్ డాలర్లు సహాయం ఇవ్వటానికి నిశ్చయించారు. భారతదేశం ఇంకా ఎక్కువ మొత్తం కోరినందున, అదనంగా ఎంత ఇవ్వగలమా అన్నదీ దరిమిలా ఆలోచించేందుకు అప్పట్లో నిర్ణయించుకొన్నారు.

### అమెరికా వైఖరిమార్పు

ప్రస్తుత సమావేశం నిర్ణయమేమీలేకుండా వాయిదా పడటానికి కారణం పశ్చిమ జర్మనీ అమెరికాల మధ్య ఇంకా సంప్రతింపులు జరగవలసిన అవసరం కలగటమేనని తెలిసింది.

పశ్చిమ జర్మనీ తను ఇచ్చేమొత్తాన్ని అధికం చేస్తానని చెప్పి, ఇతరదేశాలన్ని ఇచ్చినంత అమెరికా ఇవ్వాలని కోరింది.

ఇది వరకల్లా వడ్డీ తగ్గించవలసిందనీ, వాయిదా కాలం ఎక్కువ చేయవలసిందనీ ఇతర దేశాలకు చెబుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు పశ్చిమ జర్మనీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఇతర దేశాలు ప్రత్యేకించి భాగ్యవంతమైన పశ్చిమ యూరప్‌దేశాలు అమెరికా ఎంత ఇస్తే అంత ఇవ్వాలనీ, వడ్డీ వాయిదాల విషయంలో కూడా అమెరికాతో దీటుగా వుండాలనీ అంటున్నదట.

న్యూఢిల్లీ, జులై 19: క్రిందటసంవత్సరం చైనా సైన్యం పెద్దపెట్టున దాడి చేసినప్పుడు, నీఫాలో స్టిల్‌కెమేరాలు, నీఫాకెమేరాలతో గూడిన చైనాప్రచార శకటాలు వారి ప్రధానమంత్రిగారి బలంపెరుగుటకు కృషిచేస్తున్నట్లు, ప్రత్యక్షసాక్ష్యులు చెప్పిన కథనాన్నిబట్టి తెలుస్తున్నది. మనదేశానికి తప్పిపంపి వేయబడిన జవాన్లు కొందరు ఇలా సంగతి చెప్పారు.

మన జవాన్లు లొంగిపోయినతరువాత తిరిగి తరు కంబరాన్లకి పోవలసినదిగా చైనీయులు తుపాకులు చూపి బెదిరించారు.

ఒక సంకేతం చేసినప్పుడు బయటపడి లొంగుబాటు సూచనగా చేతులు జోడించవలసినదిగా వారు ఆదేశించారు వీరట్లా వెలువలకు వచ్చే సమయంలో అక్కడనేవి ఉన్న చైనా కెమేరామన్ల ఫోటోలు సినీచిత్రాలు చేశారు. తరువాత వీటిని ప్రచారానికి ఉపయోగించుకున్నారు.

చైనా సైనికులు మరణించిన భారత సైనికులచేతగూడా 'పోజు' పెట్టించారు. భారతసైనికుల మృతదేహాలను కందకాల్లో పేర్చి వారిచేతుల్లో తుపాకులు పెట్టారు. చైనా సైనికు లప్పుడు కందకాలమీదికి కాల్పులు జరుపగా చైనీయులు ఆత్మరక్షణ కోసం ఎదురుదాడులు చేస్తున్నట్లు కెమేరామను యీ తంతునంతా సినిమా తీశారు.

ఈ విధమైన చైనా ప్రచారశకటాలు టిబెట్‌లో యుద్ధఖైదీల శిబిరాలు అన్నిటి పద్ద నిలిపి ఉంచబడ్డాయి.

భారత యుద్ధఖైదీలకు వారి కుటుంబాల నుంచి వచ్చిన లేఖలను చైనీయులు బట్వాడా చేయలేదు. దీనివిబట్టి యీ ఉత్తర ప్రత్యుత్తరాలను చైనీయులు తొక్కిపట్టి ఉంటారు.

ఈ యుద్ధఖైదీలకు పంపబడిన కొన్ని బంగీలుగూడా గల్లంతు అయినట్లు తరువాత రూఢి అయింది.

# అమెరికాతో రేడియో ఒప్పందం

నాగపూర్, జులై 20: వెయ్యి కిలోవాట్ల రేడియో ప్రసారకేంద్రం కొనుగోలు విషయంలో అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని కేంద్ర సమాచార రేడియో శాఖల ఉపమంత్రి శాంతాథ్ సమర్థించారు.

ఈ యంత్రం మనదేశంనుంచి వాయిస్ ఆఫ్ అమెరికా కార్యక్రమాలను ప్రసారం చేయటానికి వినియోగించ బడబడునేది లేదనీ, ఇతరచోట్లనుంచి ప్రసారమయేవాటిని దీని ద్వారా రిలేచేయటమే వారి పుద్దేశమనీ ఆయన అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికాతో చేసుకున్న ఈ ఏర్పాటు తీవ్ర వాద ప్రతివాదాల రూపదాల్చిందనీ, వ్యతిరేకంగా వచ్చిన విమర్శపై ఆదర్శాల ప్రభావం వున్నదనటానికి సంకోచించ నక్కరలేదనీ ఆయన అన్నారు.

'ఈ విషయాన్ని నిష్పాక్షికంగాను మన అవసరాలప్రాతిపదికనూ గమనించాలి. మనంచాలా నున్నతమైనకాలం గడుపుతున్నాము మనకు కావలసినంత విదేశీద్రవ్యంలేదు' అని శ్రీ శాంతాథ్ అన్నారు.

# యు. పి. మంత్రివర్గ ప్రతిష్ఠంభన

## ఉభయవర్గాల్లో ఉద్రిక్త పరిస్థితి

లక్నో, జులై 19: అటవీశాఖామంత్రి శ్రీ అలగురాయ్‌శాస్త్రి రాజీనామాకు పట్టుపట్టటంద్వారా రాష్ట్రంలో మంత్రివర్గ ప్రతిష్ఠంభనకు దారితీయవచ్చని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం, ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్తాను ఆదేశించిన తరువాత ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని ఉభయవర్గాల్లోనూ వాతావరణం ఉద్రిక్తతగా తయారైంది.

గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ రాత్రికి ఢిల్లీ వెళ్ళివస్తారు. శ్రీ శాస్త్రిని మంత్రి పదవి నుంచి తొలగించటానికి ఆయన ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోని ఉండలేదు.

ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి ఛూపాసాయంత్రం గవర్నరును కలుసుకున్నమీదట పత్రికా విలేఖరులను కలుసుకున్నప్పుడు "కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశం, ప్రత్యర్థివర్గంవారికి విజయమని చెప్పవచ్చునా" అని ఒక విలేఖరి ప్రశ్నించగా "రాజకీయాల్లో 'ఊహ' అనేది ఎప్పుడూ ఉండనే ఉంటుంది" అన్నారు. అది ఫుట్‌బాల్ ఆటవంటిది. బంతి యిప్పుడు యిక్కడ ఉంటుంది. మరుక్షణమే అది ఆవతల తిట్టుకుపోవచ్చు. బంతిలేదు మళ్ళీ ఎంగా కోర్టుల్లోకే రావచ్చు. ఎవరు తెప్పగలరు? అని శ్రీ త్రిపాఠి అన్నారు.

శ్రీ అలుగురాయ్ శాస్త్రి మాట్లాడుతూ ఇవ్వాళ పత్రికల్లో వచ్చిన సమాచారంచూచి తన మిత్రులు, శ్రేయోభిలాషులు ఆనందిస్తున్నారనీ యితరులకు సంకటంగా ఉన్నదనీ అన్నారు.

# దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ

## సమితి ప్రణాళికకు విరుద్ధంకాదని అమెరికా

ఐక్యరాజ్యసమితి 20: దక్షిణాఫ్రికా ఆమోదిస్తున్న జాతి విచక్షణ విధానం ఐక్యరాజ్యసమితి ప్రణాళిక ఏడవసూత్రం పేర్కొన్న విధంగా ప్రపంచశాంతి భంగకరమనదని అమెరికా అభిప్రాయపడుతున్నట్లు విన్న నిక్కడ ఒక అభిజ్ఞవర్గం పేర్కొన్నది.

దక్షిణాఫ్రికా విధానాలు ఆ సూత్రానికి విరుద్ధమని పెక్కు ఆఫ్రికారాజ్యాలు చేస్తున్న వాదనతో అమెరికా ఏకీభవించదని కూడా విశేషమైనది.

దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాలు సమితి ప్రణాళిక ఏడవ సూత్రానికి విరుద్ధమని అమెరికా అధ్యక్షుడు కెనెడీ కూడా భావిస్తున్నట్లు సమితికి చెందిన జాతి విచక్షణా నిర్మూలన ప్రత్యేక సంఘం అధ్య

# వాణిజ్య, పరిశ్రమలశాఖ రద్దు: దానిస్థానే రెండుశాఖల ఏర్పాటు

## రాష్ట్రపతి ఉత్తర్వు వివరాలు ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 20: వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖను రద్దుచేసి దానిబదులు రెండు మంత్రిత్వశాఖలను, విదేశవ్యాపార మంత్రిత్వశాఖ, పరిశ్రమల మంత్రిత్వశాఖలను ఏర్పాటుచేసినట్టు నేడు రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకటించింది.

వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి రాజీనామా ఇవ్వటంతో ఈ ఏర్పాటు చేయబడింది. కొత్తమంత్రిత్వశాఖల మంత్రులుగా శ్రీ మనూభాయ్ షా, శ్రీ నిత్యానంద కమంగోలను నియమించారు.

కంపెనీచట్టం వ్యవహారాలను పరిశ్రమల మంత్రిత్వశాఖే చూసుకుంటుంది. ఆ వ్యవహారాలను అర్థికమంత్రిత్వశాఖకు బదిలీచేయాలనే ప్రతిపాదనను నిన్న పరిశీలించారు కాని దానిని విరమించారు.

కొత్తమంత్రిత్వశాఖలు అమలులోనికి రావటానికి రాష్ట్రపతి ఉత్తర్వు భారతప్రభుత్వ (వ్యాపార కేటాయింపులు) నియమాలను సవరించింది.

విదేశీవ్యాపార మంత్రిత్వశాఖ విదేశీ, స్వదేశీ వ్యాపారం, ప్రభుత్వవ్యాపారం, దిగుమతి, ఎగుమతి వ్యాపారం, దరోపా సమస్థితి, వాణిజ్య సమాచారాలు, ట్రేడ్‌మార్కులు, శత్రువుల ఆస్తి, కాఫీ మున్నగు పరిశ్రమలు, మిల్లు వస్త్రాలు, గ్రామపరిశ్రమలు, టూంప్, కస్టమ్స్‌సుంకాలకు సంబంధించిన వ్యవహారాలను చూసుకుంటుంది. ఫార్వర్డ్ మార్కెటుల సంఘం, టారిఫ్ సంఘం, జనుము, టెక్స్‌టైల్ కమిషనర్ల సంస్థలు, రబ్బరు, తేయాకు, కాఫీ, త్రాళ్ళు, చేనేతపండలికి సంబంధించిన విషయాలు, ప్రభుత్వ వ్యాపార సంస్థలు జీవిత భీమాసంస్థకు సంబంధించిన విషయాలనుకూడా ఈ మంత్రిత్వశాఖ చూస్తుంది.

పరిశ్రమల మంత్రిత్వశాఖ క్రింద పరిశ్రమలశాఖ, కంపెనీచట్టం నిర్వహణశాఖ ఉంటాయి. పరిశ్రమలశాఖ 1951 నాటి పరిశ్రమలచట్టం నిర్వహణతోపాటు పారిశ్రామిక విధానం. ఉక్కు, భారీపరిశ్రమలశాఖ, ఆహార వ్యవసాయశాఖల క్రిందికివచ్చే పరిశ్రమలు మినహా మిగతా అన్నిపరిశ్రమలు రసాయనిక వస్తువులు, మందులు లఘు పరిశ్రమలు పారిశ్రామిక సహకారం, గ్రామ పరిశ్రమలు. పేటెంట్లు, డిజైన్లకు సంబంధించిన వ్యవహారాలను చూస్తుంది. ఖాదీ గ్రామపరిశ్రమల సంఘం, కేంద్ర సిల్కు బోర్డు, అఖిలభారత చేతివస్త్రాలమండలి, భారత వ్యాపారాల సంస్థవంటి సంస్థలు పెక్కు రాష్ట్ర పారిశ్రామిక సంస్థలు ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన విషయాలుకూడా ఈశాఖ అధికారంక్రిందే ఉంటాయి.

## వాషింగ్టన్‌లో చౌదరి చర్చలు

### రక్షణ స్థావరాలు వీక్షించేందుకు ప్రయాణం

వాషింగ్టన్, జూలై 19: భారతదేశాధిపతి జనరల్ జె. ఎన్. చౌదరి నిర్వహ ప్రదేశాలలో గల అమెరికా రక్షణ స్థావరాలను వీక్షించేందుకు నేడు బయలుదేరి వెళ్లారు. ఆయన వచ్చేవారం ఇక్కడికి తిరిగివస్తారు.

ఇక్కడ వుండగా జనరల్ చౌదరి అమెరికా సైన్యాని చెందిన ఉన్నతోద్యోగులతో సైనిక విషయాలు చర్చించారు. ఈసందర్భంలో ఆయన అమెరికా ఇతరదేశాలకు సంధరాచేసిన ఆయుధాలను ఉపయోగించటంలో భారతీయ సైన్యం అనుభవాన్ని తెలిపారట. చైనా దురాక్రమణ గురించి భారత రక్షణ నిపుణుల అంచనాలను కూడా ఆయన వారికి తెలిపివుంటారని అనుకొంటున్నారు.

వచ్చేవారం స్వదేశానికి తిరిగి బయలుదేరే ముందు జనరల్ చౌదరి రెండురోజులు కెనడాలో గడుపుతారు.

గ్రీసురాజు పాల్, రాణి ఫ్రెడరికాతో కలిసి బ్రిటన్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చినప్పుడు బకింగ్‌హాం భవనంవద్ద బ్రిటిష్ రాణి ఎలిజబెత్, తన భర్త ఫిలిప్‌తో కలిసి ఆ రాజదంపతులకు స్వాగతం చెప్పారు. —యు. పి. ఐ.

# భారత్‌తో స్నేహ సంబంధాలు రష్యాకు అత్యంత ముఖ్యం

## మాస్కోలో భారత ప్రదర్శన ప్రారంభిస్తూ క్రుశ్చేవ్ ఉద్ఘాటన: ఉభయదేశాల సమష్టి శాంతి లక్ష్యం ప్రశంస

మాస్కో, జూలై 21:

"భారతదేశంతోగల సత్సంబంధాలు మా కెంతో ముఖ్యం. అనేక అంతర్జాతీయ సమస్యలపై, ముఖ్యంగా శాంతి సాధనవిషయంలో మనము చెట్టపట్టాలు పట్టుకొని కృషిచేస్తున్నాము" అని సోవియెట్ ప్రధానమంత్రి శ్రీ క్రుశ్చేవ్, ఇక్కడ సోకోల్నికీ పార్కువద్ద భారత జాతీయప్రదర్శనకు స్వయంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్ఘాటించారు.

భారత దేశంలో వివిధ విధానాలు గల వివిధ రాష్ట్రాల మధ్య నిజమైన పోటీ జరుగుతున్నదనీ, భారత్‌లో ఉక్కు కర్మాగారాల నిర్మాణాన్ని సోవియట్ యూనియన్ కంటె బ్రిటన్, పశ్చిమ జర్మనీలు ముందుగా ప్రారంభించినా, సోవియట్ యూనియన్ భిలాయ్‌వద్ద ఆరంభించిన ఉక్కు ఫ్యాక్టరీయే ముందు పూర్తి అయిందని ఆయన అన్నారు.

సోవియట్‌యూనియన్, భారతదేశాల మధ్య గల స్నేహసంబంధాలు మరింత పటిష్ఠంకాగలదనీ, యీ ఉభయదేశాల వ్యాపారం యింకా ఎక్కువగా విస్తరించగలదనీ ఆశిస్తున్నానన్నారు.

శ్రీ క్రుశ్చేవ్ యీ ప్రదర్శనవద్ద దాదాపు మూడుగంటలు గడిపారు. దానికి బాధ్యత వారితో సరదాగా మాట్లాడుతూ ఫోటోలు దిగారు. భారత అంతర్జాతీయ వ్యాపార మంత్రి శ్రీ మనూభాయ్ షా, భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్‌లు, సోవియట్ ప్రధానికి అక్కడ ప్రదర్శించబడిన వివిధ వస్తువులను చూపించారు.

తరువాత ఒక చోట నిలుచుని మాట్లాడుతూ ప్రపంచశాంతికి శ్రీ నెహ్రూ చేసిన సేవను ప్రస్తుతించారు.

సోవియట్ రాష్ట్రపతి ప్రధాని శ్రీ అనస్టాస్ మికోయాన్, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఫురత్సేవా లు గూడా శ్రీ క్రుశ్చేవ్‌వెంట యీ ప్రదర్శనను చుట్టివచ్చారు.

ప్రదర్శనశాలలో ఒకచోట నిర్మాణ పత్రిక వేలకొద్దీ దినపత్రికలు ప్రపంచమ్నూ ప్రపంచపెట్టబడిదారుడు ఉద్ఘాటించి "ఎప్పటికైనా మీరంతా మా పంథాకు రావలసిందే" అన్నారు. "దానిని మీరు తప్పించుకోలేరు. కొందరి ఊహలు, ఆలోచనలు కాలపు వాస్తవ పరిస్థితులకు వెనుకబడి ఉన్నాయి మార్క్సిజమ్ లెనినిజమ్ ను క్షుణ్ణంగా గ్రహించటం వారికి కష్టం కాబట్టి మనము ఓర్పు వహించాలి. ఏమైనప్పటికీ దానిని వారు అవలంబించవలసి, మన పంథాకు తిరుగుతారు" అని శ్రీ క్రుశ్చేవ్ చెప్పారు.

వాయిగోల్ప్ సూర్యరశ్మిలో ప్రదర్శనశాల వద్ద సమున్నత ప్రదేశంలో ఆమర్చబడిన భారత సోవియట్ పతాకాలు రెప రెప లాడుతుండగా శ్రీ క్రుశ్చేవ్ యీ ప్రసంగం చేశారు. పత్రిక మొగలాయి సర్దాతో రూపొందించిన తటాకంలో జలయంత్రాలు రివ్వున నీటి ధారలు ఎగజిమ్ముతూ; తెల్లని స్టాన్టర్‌తో నిలువెత్తు పరిమాణంలో తయారు చేయబడిన రెండు సింహగర్జనలు, సింహద్వారంవద్ద, స్వాగతమిస్తున్నట్లున్న అక్కడి దృశ్యం, ప్రత్యేకమైన భారత వాతావరణాన్ని ప్రతిబింబింపచేసింది.

బంగారు జరీ రిబ్బన్‌ను కత్తిరించిన తరువాత శ్రీ క్రుశ్చేవ్, పార్శ్వధ్వనాల మధ్య యీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

ఇతనికు ముందు భారత మంత్రి శ్రీ మనుభాయ్ షా, ప్రధానికి తదితర అతిథులకు స్వాగతం చెబుతూ, సోవియట్ ప్రజలు, భారత ప్రజల మధ్య దినదినాభివృద్ధి చెందుతున్న స్నేహ సుహృద్భావాలకు యిదొక నిదర్శనము చెప్పారు.

'ఈ సందర్భంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తరఫున, భారత ప్రభుత్వము, ప్రజల తరఫున మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను' అన్నారు.

పిమ్మట భారత రాయబారి శ్రీ కౌల్, ప్రదర్శన వ్యవస్థాపక సంఘం సభ్యుడు శ్రీ ఆర్. కె. నెహ్రూలు మాట్లాడారు.

శ్రీ క్రుశ్చేవ్, తమ వెనుకటి భారత పర్యటనను, ముఖ్యంగా భిలాయ్ ఫ్యాక్టరీ సందర్శనను, యీ సందర్భంలో ప్రస్తావించారు.

## శ్రీ నెహ్రూ సందేశం

భారత జాతీయ ప్రదర్శనకు శ్రీ నెహ్రూ పంపిన సందేశంలో యీ విధంగా ఉంది:

"వ్యాపార, సాంస్కృతిక రంగాలో దిన దినాభివృద్ధి చెందుతున్న సహకారం మాట ఆట్లా ఉంచి, వాని బంధిస్తున్న యీ స్నేహబంధాలను మరింత పటిష్ఠంచేయటం యింకా చాలా ముఖ్యం. ఈ స్నేహబంధాలు మాకెంతో ప్రధానమైనవి. అవి మన ఉభయ దేశాలకు మాత్రమే కాకుండా ప్రపంచశాంతికి గూడా చాలా అవసరమని నేను భావిస్తున్నాను.

# నిర్బంధ డిపాజిట్ పథకాన్ని పి. ఎస్. పి. వ్యతిరేకించలేదు

## అధ్యక్షుడు శ్రీ జోషి ప్రకటన: సవరణలు సూచించినట్లు వెల్లడి

(స్వకీయ విలేకరి)

వరంగల్, జూలై 21: నిర్బంధ డిపాజిట్ పథకాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ వ్యతిరేకించడము దు అలా వ్యతిరేకించి వుంటే ప్రెసిడెంట్ ఫండును కూడా వ్యతిరేకించి వుండేవారము. అని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న ఇక్కడ చెప్పారు.

'ఆంధ్రపత్రిక' విలేకరి వర్గాలకు సమాధానమిస్తూ శ్రీ జోషి యింకా యిలా అన్నారు: "ప్రెసిడెంట్ ఫండుకు వెళ్లించే మొత్తాలను పెంచవలసిందిగా మేము అడిగాము. ఈ ప్రతిపాదికన్నే నిర్బంధ పొదుపు డిపాజిట్‌స్థానే ప్రెసిడెంటు ఫండుకు కార్మికులు యజమానులు వెళ్లించే మొత్తాలను పెంచడంద్వారా డబ్బును పొదుపుచేయాలని హింద్ మజ్దూర్ సభ వత్తిడిచేసింది. ఉదా॥ కి సలహా జీతం మొత్తం రు 1500 నుండి పెంచవలసి వస్తే ప్రజాసోషలిస్టు పార్టీ కోరుతుంది. నిర్బంధ డిపాజిట్ పథకం కంటే బదులుగా డబ్బు డిపాజిట్ సుకోవటం అతి ముఖ్యమని మా పార్టీ అభిప్రాయము." నిర్బంధ డిపాజిట్ పథకం సవరణలకు ప్రభుత్వం పిద్దపడకపోతే, ప్రజాసోషలిస్టు పార్టీకి ఆ పథకాన్ని వ్యతిరేకించడం మినహా గత్యంతరం లేదు."

### శ్రీ డాంగే ధోరణి

"ఇక కమ్యూనిస్టువారపత్రిక 'న్యూఏజ్'లో శ్రీ డాంగే వ్యాసం విషయం. ప్రజల శ్రేయస్సుకు హానికరమైన తప్పుడు సిద్ధాంతము అనుసరించినందుకు శ్రీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్ తమ మంత్రిపదవులకు రాజీనామా యివ్వాలని శ్రీ డాంగే కోరుతున్నారు. ఈ బాధ్యతనుండి ప్రధాని నెహ్రూ కూడా తప్పించుకోలేరని శ్రీ డాంగే ఒప్పుకుంటున్నారు. అయితే శ్రీ నెహ్రూ రాజీనామాచేయాలని కోరడములేదు. ప్రజలకోర్కెల ప్రకారం నెహ్రూ నడుచుకోగలరని నూచిస్తూ శ్రీ నెహ్రూ రాజీనామానవసరము తప్పినట్లే అని తప్పించుకో మాట్లాడటము తప్పు మరేమీ కాదు

ప్రధాని నెహ్రూను బలపరచడము భారత కమ్యూనిస్టుపార్టీ విధానము కమ్యూనిస్టుపార్టీని జాతియువాదు వరానికి శ్రీ నెహ్రూ సుముఖుడనే సంగతి భారత కమ్యూనిస్టులకు తెలుసు. గనుక ఈ ఎత్తుగడలతో పోయి పడువు సమస్యను తిరిగిపొందటము కమ్యూనిస్టులకు మలుపుగావుంటుంది. దేశంలో ఈ పరిస్థితిగదలంవల్లకల్గే ప్రమాదాన్ని ప్రజలకు తెలియేటట్లుచేయాలి."

సోషలిస్టులు ఐక్యత సాధించ దుకుంద అశిస్తున్నామని శ్రీ జోషి అన్నారు

# చైనా రష్యాల సిద్ధాంత చర్చలు పరిసమాప్తి

## స్వదేశానికి పెకింగ్ ప్రతినిధివర్గం ప్రయాణం: విమానాశ్రయంలో రష్యన్‌ల గైర్‌హాజర్

మాస్కో, జూలై 21: సిద్ధాంత విభేదాలపై జూలై ఐదవ తేదీనుంచి యిక్కడ సోవియెట్ ప్రతినిధివర్గంతో చర్చలుజరిపిన చైనాకమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం నిన్న నిక్కడనుంచి పెకింగ్ కుతిరిగి వెళ్లింది.

టాంగ్‌హిసియోపింగ్ నాయకత్వానకల చైనా ప్రతినిధివర్గం, పెంగ్‌చెన్ నిన్న రాత్రి స్థానిక కాలమానంబట్టి 9-50 కు విమానాశ్రయం చేరారు.

దాదాపు 200 మంది చైనీయులు విమానాశ్రయంచేరి చైనా ప్రతినిధివర్గంవారు వస్తూవుంటే చప్పట్లుకొట్టి హర్షధ్వనాదాలు చేశారు.

ప్రతినిధివర్గంలో కొందరు విమానాశ్రయానికి చేరినవడంతోటే అచ్చట వేచివున్న ప్రత్యేక గదిలో ఎక్కి కూర్చున్నారు. మరి కొలదినిమిషాలలో అది బయలుదేరి వెళ్లింది.

రెండవబట్టు తదనంతరం ఇంకొక విమానంలో వెళ్లిపోయింది.

సోవియెట్ కెమెరామెన్ లెవ్వరూ విమానాశ్రయంలో లేరు రక్షణ ఉద్యోగులుమాత్రం మామూలు దుస్తులు ధరించి డ్యూటీలో వున్నారు.

### "చర్చలు చాలా బాగా సాగినవి"

'చర్చలు ఆయుప్రదమైనవా?" అని చైనా ప్రతినిధివర్గం నాయకుని రాయిటర్ విలేకరి ప్రశ్నించాడు.

అందుకు ఆయన చిరునవ్వుతో "ఔ చాలా బాగా చర్చలు సాగాయి" అని జవాబిచ్చారు.

కమ్యూనిస్టు ప్రతినిధులు వెళ్లిపోయేటప్పుడు సాధారణంగా కనబడే కొగరింతలు నిన్న ఛాయామాత్రంగా నైనాలేవు.

### చర్చల సమాప్తి

సిద్ధాంతపు తగాదాలపై రష్యా కమ్యూనిస్టుపార్టీల చర్చలు నిన్న నిక్కడ సమాప్తమైనవి.

చైనీయులు పెకింగ్‌కు తిరిగివెళ్లిపోయే ముందు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రెసీడియమ్ చైనా ప్రతినిధుల గౌరవార్థం విందుచేసింది. క్రుశ్చేవ్, పింగ్‌లు విందులో పాల్గొన్నారు.

అనంతరం, సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ మిఖైల్ సుస్లోవ్ విమానాశ్రయానికివెళ్లి, ప్రయాణికుల విడిదిలో చైనా ప్రతినిధివర్గం రాకకై నిరీక్షించారు.

# మాస్కో వైఖరికి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు

## విభేదాలు పెరిగే పనులు చేయవద్దని చైనా నాయకులకు కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 20:

పార్టీలలో విభేదాలు పెరిగిపోవడానికి దోహదమిచ్చే కార్యకలాపాలకు స్వస్తిచెప్పవలసిందని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీవలె భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం చైనా నాయకులను కోరింది.

సోవియెట్ పార్టీ, ఇతరసోదర పక్షాలు చూపుతున్న స్నేహ సద్భావాలకు అనుగుణంగా పవర్తించి విభేదాలను సుహృద్భావంతో పరిష్కరించవలసిందని అభ్యర్థించింది.

జూన్ 14 వ తేదీన చైనా కమ్యూనిస్టు పార్టీచేసిన ఆరోపణలకు సోవియెట్ పార్టీ యిచ్చిన సమాధాన్ని భారతపార్టీ పూర్తిగా బలపరచింది.

శాంతి, సమరం, ప్రపంచ సామ్యవాదవ్యవస్థ పరిరక్షణ తత్వాలమూలనం, ప్రపంచ శ్రామిక కోటి అభ్యుదయం, స్వతంత్రోద్యమాల పటిష్టతలో భారతపార్టీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పైభరంతో పూర్తిగా బలపడుతుందని, చైనా కమ్యూనిస్టునాయకులు తప్పుడు విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఒక ప్రకటనలో విశదం చేసింది.

గోవా, డయ్యూ, డామన్‌ల విముక్తిలో భారత్‌కు రష్యాచేసిన అమూల్యమైన సహాయానికి కృతజ్ఞత తెల్పింది.

జాతి, మౌడలిక తత్వాలను రెచ్చగొట్టి శాంతి, సామ్యవాదాలపై కృషిచేస్తున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమకారులలో చీలికను తేవడానికి చైనా కమ్యూనిస్టు నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ఖండించింది.

చైనా నాయకుల చర్యలవల్ల కమ్యూనిస్టు ఉద్యమంశక్తి తగ్గిపోతున్నదని హెచ్చరించింది.

తెనాలి, జూలై 20: తెనాలి తాలూకా గ్రామీణ కార్మిక సంఘం నిన్నటి సమావేశ ఈ నెల 26 వ తేదీ తెనాలి గ్రామంలో జరుగుచుందని సంఘ కార్యదర్శి శ్రీ వై. మస్తాన్‌రావు తెలియజేస్తున్నారు.

# సిరియాలో కుట్టదారుల కాల్చివేత

## 10 మందిలో ఒక స్త్రీ

బీరూట్, జూలై 19 సిరియాలో నిన్న జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న 9 మంది మగవారిని, ఒక స్త్రీని ఖ్వాల్ల డెమాస్కస్‌లో కాల్చివేసివేశారు.

వీరినందరిని సైనిక వ్యాయస్థానాల విచారించి కారికి ఈ శిక్షను విధించాయి. ఈ కాల్చబడినవారిలో 8 మంది సైనికులు, తక్కినవారు మామూలుజనం.

భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఈ నెల 16 వ తేదీన అమ్మాన్ లో జోర్డాన్ రాజు హుస్సేన్‌నుకలుసుకొని సమాలోచనలు జరిపారు. —యు. పి. ఐ.

# బెంగుళూరుకు పెడరల్ విశ్వవిద్యాలయం

బెంగుళూరు, జూలై 20; బెంగుళూరు నగరాని: ఫెడరల్ యూనివర్శిటీని నెలకొల్పేందుకు మైసూరు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది. ఈ విషయమై బెంగుళూరు విశ్వవిద్యాలయం ఉపసంఘం తయారుచేసిన ముసాయిదా నివేదిక ఈ నెల 30 వ తేదీన పరిశీలించబడుతుంది. (స్వ వి)

★ శ్రీ గిరిజా గైడ్స్ ★
3, 4, 5 తరగతులకు (అన్ని సబ్జక్టులో)
* శ్రీ గిరిజా ఇంగ్లీష్ రీడర్ *
3 వ తరగతి
ఇప్పుడు చాలా బుక్‌షాపులలో లభిస్తున్నాయి!
శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
మెయిన్ బజార్ : : విజయవాడ-1.



మా దగ్గర సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు కలిగిన కార్యవ్యగ్రుడైన యువకుడితడు. బ్యాంకింగ్ వ్యాపారానికి అవకాశం ఎంతమాత్రం లేదు ఇరవికి. అతి శీఘ్రంగా వ్యాపారం మిగియాలంటారు. ఇటువంటి యువకులే, మమ్ములను ఇతర కౌతాదారులవద్ద దక్షత, సౌదరాభిమానాలతో ఉంచేటట్లు చేస్తారు ● ఇటువంటి శీఘ్రకరమైన సేవ మీకూ కలిగించగలమని విశ్వసిస్తున్నాము. దగ్గరి I.O.B. బ్రాంచీలో సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు ఎందుకు ప్రారంభించకూడదు:
ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు
M. Ct. ముత్తయ్య, చీఫ్ మేనేజర్ S. R. V. అరవు, జనరల్ మేనేజర్
IWT-108-2068

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 22244 & 21747 Hyderabad 42703